ప్రజాశక్తి

బుధవారం 28 జూన్ 2023   8 పేజీలు



గుంటూరు



పల్నాడు

కార్పొరేషన్‌లో కమీషన్ల బాగోతం

- బినామీ కాంట్రాక్టర్లదే రాజ్యం
- గడపగడపకు పనుల్లో అక్రమాలు
- లెక్కల్లో తేడాలు వచ్చి అభివృద్ధిపై రచ్చ!



ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు కార్పొరేషన్‌లో అభివృద్ధి పనులపై నగరంలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. వైసిపి ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకుల మధ్య లెక్కలు తేడాలు వచ్చి ఒకరు అభివృద్ధి జరిగిందంటే మరొకరు జరగలేదని చెప్పుకుంటున్నారు. నగరంలో మూడు తరహాల్లో కాంట్రాక్టర్లు ఉన్నారు. అధికారులే తమ బినామీలతో పనులు కాంట్రాక్టర్ల అవతారం ఎత్తుతున్నారు. మరోవైపు ప్రజా ప్రతినిధుల బినామీలు మరో తరహాలో కాంట్రాక్టర్లుగా పనిచేస్తున్నారు. వీరిరువురు కాక దీర్ఘకాలికంగా కాంట్రాక్టర్లుగా ఉన్న వారు ప్రస్తుతం మూడో కేటగిరిలో ఉన్నారు. తూర్పు నియోజకవర్గంలో గతంలో ఏదైనా పనికి 5 శాతం తక్కువ అంచనాలతో టెండర్లు వేసే వారు. కానీ రెండేళ్లుగా 10 శాతం ఎక్కువ అంచనాలతో టెండర్లు దాఖలవుతున్నాయి. అంతేగాక వాస్తవ కాంట్రాక్టర్లు మాత్రం పనులు చేసేందుకు ముందుకు రావడం లేదని ఇటీవల కౌన్సిల్ సమావేశంలో పలువురు కార్పొరేటర్లు ధ్వజమెత్తారు. తూర్పు నియోజకవర్గం పరిధిలో ప్రజా ప్రతినిధులు, కార్పొరేటర్లు కొంత మంది తమకు వాటా ఇవ్వాలని డిమాండ్ చేయడం వల్ల ఒకేపనికి ఏడెనిమిది సార్లు టెండర్లు పిలిచినా కాంట్రాక్టర్లు ముందుకు రాని పరిస్థితి నెలకొందన్న విమర్శలు లేకపోలేదు.

దాదాపు రూ.5 కోట్లతో అభివృద్ధి చేసినట్టు చెబుతున్న గాంధీ పార్కులో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని ఆరోపణలు రావడంతో కమిషనర్ చేకూరి కీర్తి సొమ్ములు చెల్లించలేదు. దీంతో సంబంధిత కాంట్రాక్టర్లు కోర్టును ఆశ్రయించారు. ఈ పనుల్లో ఎవరి వాటా ఎంత అన్నదీ కార్పొరేషన్‌లో తీవ్ర చర్చకు దారితీసింది. ఈ నేపథ్యంలో తనకు కమిషన్ ఇవ్వకుండా పార్కు ఎలా ప్రారంభిస్తారని ఒక ప్రజా ప్రతినిధి మంకు పట్టుపట్టడంతో ప్రస్తుతం ఆధునీకరించిన గాంధీపార్కు ప్రారంభోత్సవానికి నోచుకోవడం లేదు. గత నెల రోజులుగా త్వరలో గాంధీ పార్కు ప్రారంభం అని పార్కు గేటు ముందు బోర్డులు దర్శనం ఇస్తున్నాయి. ప్రస్తుతం కార్పొరేషన్‌లో కీలక వ్యక్తులనుంచి వివిధ స్థాయి అధికారులకు, ప్రజా ప్రతినిధులకు కమిషన్లు ఇవ్వనిదే టెండర్లు దక్కించుకోలేని పరిస్థితి నెలకొంది. గత నాలుగేళ్లలో రూ.560 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారు. కౌన్సిల్ రాక ముందు అధికారులకు, ఒకరిద్దరు ప్రజా ప్రతినిధులకు కమిషన్లు అందేవి. ఇప్పుడు కౌన్సిల్ ఏర్పడిన తరువాత ఈ కమీషన్ల వ్యవహారం మరింత రచ్చకెక్కింది.

రెండున్నర ఏళ్లలో రూ.200 కోట్ల పనులు చేపట్టారు. వీటిల్లో ఎవరికి వారు తమ వాటా ఏమిటీ అంటూ కాంట్రాక్టర్లను గద్దిస్తున్నారు. ఇటీవల గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమంలో సచివాలయంకు రూ.20 లక్షలు కేటాయించారు. ఇందులో వైసిపికి చెందిన నాయకులే పనులు చేస్తున్నారు. చాలాచోట్ల పనులు సరిగా చేయకుండా బిల్లులు మంజూరు చేయాలని ఒక ప్రజాప్రతినిధి అధికారులపై వత్తిడి చేస్తున్నారు. అధికారులు ఇందుకు ససేమిరా అనడంతో అధికారులపై ఆ ప్రజా ప్రతినిధి ఆరోపణలు చేస్తున్నారని తెలిసింది. క్వాలిటీ కంట్రోలు, థర్డ్‌పార్టీ నిర్ధారణకు సంబంధించిన వారిని కూడా తమకు అనుకూలంగా ఉన్న వారిని నియమించు కుంటున్నారు. దీంతో అక్రమాలు బయటకురాకుండా తిలాపాపం తలా పిడికెడు అన్నట్లు అవినీతి సాగిపోతోంది. కమిషనర్ చేకూరి కీర్తి ఎంత నిజాయితీగా ఉన్నా గుంటూరులో ఉన్న అవినీతి తిమింగ లాల ముందు ఏమీ చేయలేని పరిస్థితి నెలకొంది.



శశిభూషణ్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు, తదితరులు

గుంటూరు ఛానల్ విస్తరణకు నిధులివ్వండి

ఇరిగేషన్ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కి ఎమ్మెల్సీ లక్ష్మణరావు వినతి

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు ఛానల్‌ని పర్చూరు వరకూ పొడిగించటానికి వెంటనే నిధులు విడుదల చేసి, పనులు ప్రారంభించాలని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు కోరారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కు లక్ష్మణరావు, గుంటూరు ఛానల్ సాధన సమితి నాయకులు నరిశెట్టి ఆచారి, నర్రా బాలకృష్ణ, కుర్రా హరిబాబు, కాకుమాను నాగేశ్వరరావు, దొప్పలపూడి రమేష్ తదితరులు వినతిపత్రం అందచేశారు. లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గంలోని ప్రత్తిపాడు, వట్టిచెరుకూరు, పెదనందిపాడు, కాకుమాను మండలాలు, బాపట్ల జిల్లాలోని పర్చూరు మండలం మొత్తం ఐదు మండలాల్లోని 52 గ్రామాల్లో లక్ష మందికి తాగునీరు, 80 వేల ఎకరాలకు సాగునీరు అందించాలని అక్కడి ప్రజలు 85 ఏళ్ల నుండి నుండి పోరాడుతున్నారన్నారు. ఈ ప్రాంతం నిత్యం కరువు వరదలకు గురవుతూ రైతుల్ని తీవ్రంగా నష్టపరుస్తోందని, పై నుండి వచ్చే కలుషిత నీరు వల్ల పంట భూములు, సౌడు భూములుగా మారుతున్నాయని తెలిపారు. పూర్తిగా వర్షంపై ఆధారపడిన ప్రాంతమని, బడ్జెట్లో నిధులు కేటాయించక పోవడంతో రైతాంగం తీవ్ర ఆందోళనకు గురవుతుందన్నారు. రెవెన్యూ అధికారులు గ్రామాల్లో పర్యటించి రైతుల నుండి వచ్చిన అభ్యంతరాలను కూడా స్వీకరించారని తెలిపారు. గుంటూరు ఛానల్

▶ 2లో



మోడీకి జగన్ పాదపూజ : టిడిపి

ప్రజాశక్తి - మాచర్ల

తనకు అధికారం ఇస్తే కేంద్రం మెడలు వంచి రాష్ట్ర ప్రయోజనాలు కాపాడతానని హామీ ఇచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి మోడీకి పాదపూజ చేస్తున్నారని టిడిపి జిల్లా అధ్యక్షులు జివి ఆంజనేయులు అన్నారు. భవిష్యత్‌కు గ్యారంటీ చైతన్య రథయాత్ర (బస్సు యాత్ర) సందర్భంగా దుర్గిలో జరిగే బహిరంగ సభకు తెలుగుదేశం పార్టీ నాయకులు రింగ్ రోడ్డు సెంటర్ నుండి పట్టణ పురవీధులలో పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. ర్యాలీగా దుర్గి వెళుతూనే ప్రత్యేక వాహనంపై నుండి జివి ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రంలోని యువతకు జాబ్ రావాలంటే బాబు ప్రభుత్వం రావాల్సిందేనని స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని జగన్‌మోహన్‌రెడ్డి దోచుకుంటు ఉంటే, స్థానికంగా ఎం.ఎల్.ఎలు దోచుకుంటున్నారని అక్రమ మైనింగ్‌ని వివరిస్తూ విమర్శించారు. మద్యపాన నిషేదాన్ని ఎందుకు అమలు చేయలేదని నిలదీశారు. మద్దతు ధరలు ఇచ్చి రైతులను ఆదుకోలేని ప్రభుత్వం జగన్‌మోహన్‌రెడ్డిదని అన్నారు. మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ రోజుకి 100 నుండి 500 టిప్పర్ల మట్టిని అక్రమంగా తరలిస్తూ, ఒక్క వాహనానికి రూ 2 వేలు

▶ 2లో



నరసరావుపేటలో వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

రైతు సమస్యలపై 30న మహాధర్నా

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా కరస్పాండెంట్

రైతు సమస్యల పరిష్కారం కోసం విజయవాడలో 30న నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు వాల్‌పోస్టర్లను స్థానిక కోటప్పకొండ రోడ్డులోని సంఘం జిల్లా కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ గతేడాది అకాల వర్షాలకు పంటలు దెబ్బతిన్నాయని, బాధిత రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమాను వెంటనే చెల్లించాలని కోరారు. పెట్టుబడులు పెరిగిన నేపథ్యంలో ఇన్‌పుట్ సబ్సిడీ ఆహార పంటలకు ఎకరాకు రూ.10 వేలు, వాణిజ్య పంటలకు రూ.25 వేలకు పెంచాలన్నారు. పావలా వడ్డీ, సున్నా వడ్డీ పథకాలకు కొన్నేళ్లుగా ఆపిన నిధులు వెంటనే చెల్లించాలని, సున్నా వడ్డీ రూ.2 లక్షలకు, పావలా వడ్డీ రూ.5 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పంటల మద్దతు ధర కనీసం పెట్టుబడులకు కూడా చాలడం లేదని, కేరళ ప్రభుత్వం క్వింటాళ్ ధాన్యానికి కేంద్ర మద్దతు ధరకు అదనంగా రూ.800 ఇస్తోందని, కర్ణాటక, ఛత్తీస్‌ఘడ్, తమిళనాడు రాష్ట్రాలు కొంత అదనంగా కలిపి ఇస్తున్నారని తెలిపారు. ఇదే తరహాలో ఆంధ్రప్రదేశ్‌లోనూ ఇవ్వాలన్నారు. సాగు నీటి ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేసి సాగు, తాగు నీటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వ అవసరాలకు సేకరించే భూములకు పరిహారం ప్రస్తుత రేట్లు ప్రకారం చెల్లించాలని, చుక్కల భూములు రాష్ట్రంలో 24 లక్షల ఎకరాలకు గాను 2 లక్షల ఎకరాలకే పరిష్కారం లభించిందని, మిగతా చుక్కల భూములు సమస్యను

▶ 2లో



సమావేశంలో జిల్లా కలెక్టర్, పలు బ్యాంకుల ప్రతినిధులు

లక్ష్యం మేరకు రుణాలివ్వండి

బ్యాంకర్ల సమావేశంలో పల్నాడు జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి - పల్నాడుజిల్లా కరస్పాండెంట్

పల్నాడు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం నిర్దేశించిన ఆర్థిక రుణాల లక్ష్యాలను సాధించడానికి బ్యాంకర్లు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ కోరారు. మంగళవారం నిర్వహించిన డిఎల్ఆర్‌సి, డిసిసి సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో భాగంగా బ్యాంకులు ఇస్తున్న రుణాలపై వివరాలు అడిగారు. వ్యవసాయ, గృహ నిర్మాణం, విద్యా రుణాలు, పిఎంఇజిపి రుణాలు, స్టాండప్ ఇండియా పథకానికి సంబంధించి రుణాలతో పాటు, కౌలు రైతులకు, రైతు మిత్రా గ్రూపులకు, స్వయం సహాయ సంఘాల గ్రూపులకు పశు సంవర్ధక శాఖ, ఫిషరీస్ పథకం దరఖాస్తు చేసుకున్న వారికి రుణాలను ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు అందించాలని చెప్పారు. ఎస్సీ, ఎస్టీలకు రుణాలను తప్పని సరిగా అందించాలన్నారు. సమావేశానికి హాజరవ్వని బ్యాంకులకు నోటీసులిచ్చి చర్యలు తీసుకోవాలని లీడ్ బ్యాంకు మేనేజర్, డిసిసి కన్వీనర్లను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఆర్‌బిఐ జిల్లా అధికారి నాగప్రవీణ్, నాబార్డు అధికారి పాల్గొన్నారు.

గుంటూరు ఛానల్ విస్తరణకు నిధులివ్వండి

(మొదటి పేజీ తరువాయి)

విస్తరణకు అవసరమైన భూసేకరణకు గుంటూరు, బాపట్ల జిల్లా కలెక్టర్లు ఇప్పటికే నోటిఫికేషన్ జారీ చేశారన్నారు. ప్రభుత్వం ఇప్పటికే గుంటూరు చానల్ విస్తరణకు అంగీకారం తెలిపినందున భూసేకరణకు అవసరమైన రూ.113 కోట్లను కేటాయించి, వెంటనే భూసేకరణ ప్రక్రియను, గుంటూరు ఛానల్ విస్తరణ పనులను చేపట్టాలని కోరారు. జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ మాట్లాడుతూ నిధులను కచ్చింతంగా విడుదల చేసి పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

రైతు సమస్యలపై 30న మహాధర్నా

(మొదటి పేజీ తరువాయి)

పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ బోర్లకు మీటర్ల ప్రక్రియను నిలిపేయాలని, కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలపై విజయవాడలో తలపెట్టిన ధర్నాకు రైతులు, కౌలురైతులు తరలిరావాని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి.బాలకృష్ణ, ఏపూరి గోపాలరావు, సీనియర్ నాయకులు గద్దె చలమయ్య కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వై.రాధాకృలష్ణ, కె.ఆంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎ.లక్ష్మీశ్వరరెడ్డి, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జి.రవిబాబు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గుంటూరు విజయ్ కుమార్, శ్రామిక మహిళా నాయకులు డి.శివకుమారి, జి.మల్లేశ్వరి, ఫాతిమా, సిహెచ్.సురేష్‌రాజా, ఆర్.మునివెంకటేశ్వర్లు, సత్యనారాయణ, కె.ఆశీర్వాదం పాల్గొన్నారు.



ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ధర్నా జయప్రదం కోసం మండలంలోని ఎర్రబాలెం, నిడమర్రు, కురగల్లులో ప్రచారం చేపట్టారు. రైతు సంఘ గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకర్ మాట్లాడారు. నాయకులు కె.ఈశ్వరరెడ్డి, ఎ.వీర్లంకయ్య, ఎస్కె ఎర్రపీరు, జి.నాగేశ్వరరావు, గణేష్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి

మహాధర్నాకు రైతుల పెద్దఎత్తున తరలిరావాలని రైతు సంఘం మండల అధ్యక్షులు కె.ఈశ్వరరెడ్డి కోరారు. పెనుమాకలో రైతులతో నిర్వహించిన గ్రూపు సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్కె పీరూసాహెబ్ పాల్గొన్నారు.



ప్రజాశక్తి తెనాలి

మండలంలోని కొలకలూరు, నందివెలుగు, ఐతానగర్ సెంటర్‌లో ప్రచారం చేశారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్య క్షులు ఎం.శివసాంబిరెడి మాట్లాడారు జి.శంకర్రావు, నాగ రాజు, సుబ్బారావు, పాండురంగరావు, శివారెడ్డి పాల్గొన్నారు.

వైయస్సార్ బీమా అందజేత

ప్రజాశక్తి-ముప్పాళ్ల : మండల కేంద్రమైన ముప్పాళ్లకు చెందిన మన్నం మరియబాబు ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఆయన కుటుంబానికి వైయస్సార్ బీమా కింద మట్టి ఖర్చులకు రూ.10 వేలను వైసిపి నాయకులు ఎంజెఎం రామలింగారెడ్డి, శిరిగిరి గోపాలరావు, ముప్పాళ్ల సర్పంచ్ సతీష్ మంగళవారం అందజేశారు. మిగతా 90 వేలు బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని చెప్పారు.

10,11 తేదీల్లో అంగన్వాడీల 36 గంటల నిరసన

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 10,11 తేదీల్లో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే 36 గంటలు (పగలు, రాత్రి) ఆందోళనను జయప్రదం చేయాలని ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటూరు మల్లీశ్వరి పిలుపునిచ్చారు. మండలంలోని రెంటపాళ్ల, నందిగామ ఐసిడిఎస్ సెక్టార్ పరిధిలో ఉన్న అంగనాడీలతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లీశ్వరి మాట్లాడుతూ అంగన్వాడీలకు ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ కంటే అదనంగా వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2017 నుండి పెండింగ్ లో ఉన్న టి ఎం బిల్లు చెల్లించాలి, వేతనంతో కూడిన మెడికల్ సౌకర్యం కల్పించాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఐసిడిఎస్‌ను నిర్వీర్యం చేస్తున్నాయని విమర్శించారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి పి.మహేష్, అంగన్వాడీ కార్యకర్తలు సుజాత వాణి, ఉమ, పద్మ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - చిలకలూరిపేట

అంగన్వాడీలకు కనీస వేతనాలు, పెన్షన్, ఇఎస్ఐ అమలు చేయాలని, ఐసిడిఎస్‌ను బలోపేతం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. స్థానిక మద్దినగర్‌లోని ప్రాజెక్టు కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమస్యల పరిష్కారం కోసం జులై 10, 11 తేదీల్లో కలెక్టరేట్ల వద్ద 36 గంటల నిరసనల్లో అంగన్వాడీలంతా పాల్గొనాలని కోరారు. అంగన్వాడీలు తీవ్ర పని ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని చెప్పారు. వైయస్సార్ సంపూర్ణ పోషణ మెనూకు ప్రభుత్వం ఇచ్చే డబ్బులు చాలక అంగన్వాడీలే అప్పులు చేసి ఎదురు పెటుబడులు పెడుతున్నారని అన్నారు. అత్తెసరు జీతతాలు ఇస్తూ సంక్షేమ పథకాలను దూరం చేస్తున్నారన్నారు. మెడికల్ సెలవులు మంజూరు చేయాలన్నారు. అర్హులైన అంగన్వాడీలకు ప్రమోషన్లు కల్పించకపోగా రాజకీయంగా వేధిస్తున్నారని, ఈ నేపథ్యంలో పోరాటామే మార్గమని అన్నారు.


సత్తెనపల్లి మండలంలో కరపత్రం ఆవిష్కరణ


చిలకలూరిపేట మండలంలో సమావేశం

1న టిడిపి బస్సు యాత్ర

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మహానాడులో ప్రవేశపెట్టిన భవిష్యత్తుకు గ్యారంటీ మేనిఫెస్టోపై ప్రచారం నిర్వహించేందుకు జులై ఒకటిన బస్సు యాత్ర తాడికొండ నియోజకవర్గంలో నిర్వహిస్తున్నట్టు జిల్లా టిడిపి అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్ తెలిపారు. మంగళవారం పార్టీ జిల్లా కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈసమావేశంలో శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ వైసిపి పాలనలో సామాన్యులు సంతోషంగా బతికే పరిస్థితి లేదన్నారు. ప్రజలు వైసిపికి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. తెలుగుదేశం అధికారంలోకి వస్తే అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయంగా పాలన కొనసాగుతుందన్నారు. ఎన్నికల హామీలు నెరవేర్చకుండా జగన్ ప్రజలను, యువతను, రైతులను మోసం చేశారని తెలిపారు. టిడిపినాయకులు దామినేని శ్రీనివాసరావు, కంచర్ల శివరామయ్య, నూతలపాటి రామారావు, ఇత్తడి రత్నకుమారి, మధుసూధనరావు, కోటేశ్వరరావు, తలశిల ప్రసన్న కుమార్, వెంకట సుబ్బారావు, చిన నరసింహారావు, జానీబేగం, తలతోటి సురేంద్ర, బెల్లంకొండ నరసింహారావు, నార్నె శ్రీనివాసరావు, పాములపాటి పాల్గొన్నారు.



బదిలీ అయిన ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి - అచ్చంపేట

స్థానిక జెడ్‌పి పాఠశాల నుండి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సత్కరించారు. కార్యక్రమానికి పూర్వ విద్యార్థుల ప్రతినిధి గణపల్లి సతీష్‌బాబు అధ్యక్షత వహించారు. గతంలో హెచ్‌ఎంగా పని చేసిన వి.లక్ష్మీనారాయణతో పాటు మరో 17 మంది ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు పాపిరెడ్డి, కిషోర్, భారతి, ఎం.వెంకటేశ్వర్లు, ఎం.ప్రభాకర్, ఎస్.ప్రకాశం సత్కరించారు. సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ ఆరేళ్లుగా పాఠశాలలో పనిచేసే వెళుతుంటే బాధగా ఉందన్నారు. పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు ఎంతో సహకరిస్తున్నారని చెప్పారు. ప్రస్తుత హెచ్‌ఎం సిహెచ్ కల్యాణి, ఉపాధ్యాయులు, స్థానికులు పాల్గొన్నారు.

పండుగల నేపథ్యంలో పటిష్ట బందోబస్తు : పల్నాడు ఎస్పీ

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా కరస్పాండెంట్

తొలి ఏకాదశి మరియు బక్రీద్ పర్వదినాలను పురస్కరించుకుని ఆయా ప్రముఖ ఆలయాలలో మసీదులలో భక్తులు ప్రశాంత వాతావరణములో ప్రార్ధనలు నిర్వహించుకోవడానికి బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు పల్నాడు జిల్లా ఎస్పీ వై.రవి శంకర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ మతాలు, కులాల సమ్మేళనంతో భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారతదేశంలో అన్ని మతాల, కులాల వారి ఆచార సంప్రదాయాలును గౌరవించడం అందరి బాధ్యతన్నారు. హిందువుల పర్వదినమైన తొలి ఏకాదశి, ముస్లింల పర్వదినమైన బక్రీద్ ఒకే రోజు ఉన్నందున ప్రజలందరూ శాంతియుత వాతావరణములో తమ ఇష్టదైవాలను ఆరాధించుకోవాలన్నారు. హైకోర్టు ఉత్తర్వుల అనుసరించి పల్నాడు జిల్లా వ్యాప్తంగా గోవధ మరియు గోవుల అక్రమ రవాణా నిషేధమన్నారు. గోవధ మరియు జంతుసంరక్షణ చట్టం, 1977 మరియు జంతు రవాణా నిబంధల చట్టం, 1970, జంతు రవాణా (సవరణ) నిబంధనలు-2001 మరియు జంతువధశాలలు నిబంధనలు- 2001 మేరకు ఎవరైనా జంతువుల అక్రమ రవాణ, వాటి వధ విషయంలో నిబంధనలను మీరొద్దన్నారు.

మోడీకి జగన్ పాదపూజ : టిడిపి

(మొదటి పేజీ తరువాయి)

చొప్పున దోపిడి చేస్తున్నారని మాచర్ల ఎం.ఎల్.ఎ అవినీతిని దుయ్యబట్టారు. దేశం పార్టీ ఇన్‌చార్జ్జి జూలకంటి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ వ్యవస్థను కాపాడవలసిన పోలీసులు ఎం.ఎల్.ఎకి కొమ్ముకాస్తూ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. ర్యాలీలో నియోజకవర్గం నలుమూలల నుండి నాయకులు, కార్యకర్తలు పాల్గోని విజయవంతం చేశారు.

తెలుగుదేశం పార్టీ బస్సు యాత్రలో భాగంగా మంగళవారం మాచర్లకు వచ్చిన టిడిపి నాయకులకు శ్రేణులు ఘన స్వాగతం పలికారు. బస్సు వెంట భారీ ద్విచక్రవాహన ర్యాలీ కోనసాగింది. మంగళవారం కారంపూడి నుండి ప్రారంభమైన భవిష్యత్‌కు గ్యారంటీ చైతన్య బస్సు యాత్ర సాయంత్రం 4 గంటల సమయానికి మాచర్లకు చేరుకుంది. బస్సు యాత్రలో వస్తున్న నాయకులకు రాయవరం జంక్షన్ నుండి కార్యకర్తలు స్వాగతం పలికి పట్టణంలోకి తీసుకొచ్చారు. సమయాభావం వల్ల నిర్మాణ దశలోని టిడ్కో గృహల సందర్శన కూడ వాయిదా పడింది. మండల కేంద్రమైన దుర్గిలో జరిగే భారీ బహిరంగ సభకు హజరు కావలసి ఉన్నందున స్థానిక కార్యక్రమాలను రద్దు చేసుకున్నట్లు దేశం పార్టీ ఇన్‌చార్జ్జి జూలకంటి బ్రహ్మారెడ్డి తెలిపారు. పట్టణ తెలుగుదేశం పార్టీ నేతలందరు భోజనాలు చేసిన అనంతరం స్థానిక రింగ్ రోడ్డు సెంటర్ నుండి ర్యాలీగా దుర్గి బయలుదేరి వెళ్లారు. బస్సు యాత్రలో మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు, పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జివి ఆంజనేయులు, గుంటూరు ఇన్‌చార్జ్జి నజీర్ ఆహమ్మద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

ప్రతి పల్లెలో అభివృద్ధి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పిడుగురాళ్ల : నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని జానపాడులో 2వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వసిపి అధికారంలోకి వచ్చాక గ్రామాల్లో సిసి రోడ్లు వేశామని, మౌలిక సదుపాయాలు కల్పించామని చెప్పారు. తాగునీటి సదుపాయాలు ఏర్పాటు చేయబోతున్నామని, జానపాడులో ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో రూ.30 లక్షలు, బిసి కాలనీలో రూ.15 లక్షలతో సిసి రోడ్లు ఏర్పాటుకు 24 గంటల్లో అనుమతులు ఇచ్చామని, 15 రోజుల్లో పనులు చేస్తామని వివరించారు. జానపాడులో ప్రస్తుతం సెంటు భూమి రూ.లక్ష ఉందని త్వరలోనే బ్రిడ్జి ప్రారంభం అవుతుందని, అప్పుడు విలువ ఇంకా పెరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు డాక్టర్ వున్నం నాగమల్లికార్జునరావు, ఎంపిపి ఎ.సత్యవతి పిచ్చిరెడ్డి, ఎం.వెంకటేశ్వరెడ్డి, వైస్ ఎంపిపి బాబు పాల్గొన్నారు.

రేపు మేథావుల సదస్సు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్ : స్థానిక కాకతీయ కళ్యాణ మండపంలో మేథావుల సదస్సును గురువారం నిర్వహిస్తామని టిడిపి నియోజకవర్గం ఇన్‌ఛార్జి కన్నా లక్ష్మీనారాయణ తెలిపారు. సత్తెనపల్లి పివిఎస్ కార్యాలయంలో మంగళశారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లక్ష్మీనారాయణ మాట్లాడుతూ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా 29న చైతన్య బస్సుయాత్ర సత్తెనపల్లి నియోజకవర్గంలోకి ప్రవేశిస్తుందని చెప్పారు. గోదావరి-పెన్నా నదుల అనుసంధానంలో భాగంగా నకరికల్లులో నిర్మించిన పైలాన్ వద్ద సెల్ఫీ చాలెంజ్ చేస్తామని తెలిపారు. రాజుపాలెంలో నదుల అనుసంధానం కోసం ఏర్పాటు చేసిన యంత్రాల వద్ద, సత్తెనపల్లి పట్టణంలోని టిడ్కో ఇళ్ల వద్దా సెల్ఫీ ఛాలెంజ్ ఉంటుందన్నారు. ఈ సందర్భంగా మేథావులతో సమావేశం నిర్వహించి టిడిపి మేనిఫెస్టోపై అభిప్రాయాలు, సలహాలు తీసుకుంటామని చెప్పారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు

ప్రజాశక్తి - చిలకలూరిపేట : విద్యలో ప్రతిభ కలిగి రాణించే వారిని జ్ఞానేశ్వర ఫౌండేషన్ ప్రోత్సహిస్తుందని సంస్థ చైర్మన్ షేక్ జాన్‌సైదా అన్నారు. స్థానిక పురుషోత్తమపట్నం 30వ వార్డుకు చెందిన షేక్ ఉమర్, షేక్ అబ్దుల్‌బాషాకు పదో తరగతిలో 500కుపైగా మార్కులు సాధించినందుకు ఒక్కొక్కరికి రూ.10 వేల ఆర్థిక ప్రోత్సాహకాన్ని మంగళవారం అందించారు. అనంతరం 19వ వార్డు కావమ్మ గుడి వీధికి చెందిన సయ్యద్ మనీషా సుహానకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10 వేలు అందజేశారు. కార్యక్రమాల్లో 15వ వార్డు కౌన్సిలర్ జె.సుబ్బారావు, పోతవరం సర్పంచ్ బాషా, ఎం.శేషిరెడ్డి, సయ్యద్ జమీర్, కరిముల్లా పాల్గొన్నారు.

నేడు పిడుగురాళ్లలో బస్సుయాత్ర

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

మండలంలోని బ్రహ్మాణపల్లి,మరియు అగ్రహారం గ్రామాలలో బస్సుయాత్ర మరియు బహిరంగ సభ కార్యక్రమాలు నిర్వహిస్తునట్లు గురజాల మాజీ శాసన సభ్యులు యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు.

రౌడీషీటర్లపై నిఘా ఉంచండి : ఎస్పి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లాలో రౌడీషీటర్లపై నిరంతర నిఘా విధించాలని ఎస్పి ఆరీఫ్ హఫీజ్ కోరారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. దీర్ఘకాలికంగా పెండింగ్ కేసులు దర్యాప్తు జరుగుతున్నాయన్నారు. ఈ నెల 29 వ తేదీన బక్రీద్ పండుగను పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక దృష్టి సారించాలని పశు సంవర్ధకశాఖతో సమన్వయం చేసుకోవాలని కోరారు. అదే విధంగా పోక్సో యాక్ట్ కేసులు, మహిళలకు సంబంధించిన ఫిర్యాదులు, రోడ్డు ప్రమాదాలు, ప్రాపర్టీ, మిస్సింగ్ కేసులు అరికట్టే విధంగా ప్రతి అధికారి చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. గంజాయి రవాణా, విక్రయాలను సమూలంగా అరికట్టడానికి పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే గుంటూరు జిల్లాలో చట్టా వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుచున్న వారిని గుర్తించి పి.డి చట్టం ద్వారా రాజమండ్రి సెంట్రల్ జైలు కి పంపామన్నారు. జిల్లా వ్యాప్తంగా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుచున్న వారిని గుర్తించాలని, ఎట్టి పరిస్థితుల్లో అలాంటి వారిని ఉపేక్షించేది లేదన్నారు. జిల్లా లో వివిధ కేసులలో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందిని అభినందించి వారికి అప్రిసేషన్ సర్టిఫికెట్స్ అందజేశారు. జైలు నుండి విడుదలైన పాత నేరస్థులపై నిఘా ఉంచాలని, వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు. దొంగతనం కేసుల్లో సాంకేతికతనుఉపయోగించాలన్నారు. . పెండింగ్ కేసులను రిజన్ వైజ్ గా విశ్లేషించి వాటి దర్యాప్తు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

అభివృద్ధిపై వైసిపి నేతలు తలోమాట

కాంగ్రెస్ నగర అధ్యక్షులు ఉస్మాన్ విమర్శ

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

గుంటూరు నగర అభివృద్ధిపై ఎమ్మెల్యే ముస్తాఫా,మేయర్ కావటి మనోహర్ నాయుడు భిన్న ధోరణుల్లో మాట్లాడుతున్నారని నగర కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ ఉస్మాన్ ఆరోపించారు. గుంటూరులోని తన కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ముస్తాఫా రోజుకో నాటకాన్ని తెరపైకి తెస్తున్నారని ఆరోపించారు. మేయర్ తూర్పు నియోజకవర్గంలో రూ.217 కోట్లతో అభివృద్ధి జరిగిందని అంటే ముస్తాఫా అభివృద్ధి పనులు జరగడంలేదని మాట్లాడుతున్నారని విడ్డూరంగా ఉందన్నారు. ముస్తాఫాకు స్థానిక కార్పొరేటర్లు మద్దతు పలుకుతూ అభివృద్ధిపై భిన్నదోరణలనువ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఎంపి ఆళ్ల అయోధ్య రామిరెడ్డి 70 ఏళ్లలో జరగని అభివృద్ధి నాలుగేళ్లలో జరిగిందనడం మరీ విడ్డూరంగా ఉందన్నారు. నగరంలో అనేక సమస్యలతో ప్రజలు అల్లాడుతున్నారని కనీసం తాగునీటి సరఫరా సరిగాలేదని యుజిడి పనులు అర్ధాంతరంగా నిలిపివేశారని ఉస్మాన్ విమర్శించారు. సమావేశంలో సయ్యద్ జాని, సయ్యద్ సుబాని, గౌస్ మేషే, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

గోడ పడగొట్టేశారు..

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి బోసుబొమ్మ సెంటర్‌లోని గంగానమ్మ గుడి వద్ద మున్సిపల్ అధికారులు ఇటీవల నిర్మించిన గోడను కరీంఖాన్ అనే వ్యక్తి పూర్తిగా పగలగొట్టాడు. ఆ ప్రాంతంలో తనకున్న రెండు కార్లను పార్కింగ్ చేసి వెళ్లారు. దీంతో మంగళవారం గంగానమ్మ గుడికి సంబంధించి నిర్వాహకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోర్టులో ఉన్న వివాదం తేలకముందే ప్రభుత్వ అధికారులు నిర్మించిన గోడను దౌర్జన్యంగా పడగొట్టారంటే అతని వెనుక అదృశ్య శక్తులు ఉన్నాయని అన్నారు. అడ్డుకోబోయిన వారిని నిప్పు పెట్టి తగల బెడతామని బెదిరించారని వాపోయారు. ఆ మేరకు తాడేపల్లి పోలీస్‌స్టేషన్ బాధితులు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో దొంతిరెడ్డి సాంబిరెడ్డి, చింతా శ్రీరామ్, యు.కల్యాణ్, పలగాని గాంధీ, మేకా శ్రీధర్‌రెడ్డి, బి.సంజీవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

20 మందితో కమిటీ

దొంతిరెడ్డి సాంబిరెడ్డి, తమ్మా నరసారెడ్డి, పలగాని గాంధీతో పాటు 20 మందితో కమిటీ ఏర్పాటైంది.

రోడ్డు తవ్వి వదిలేశారు..

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి మెయిన్‌రోడ్డు ఒకటో వార్డు అంబేద్కర్ బొమ్మ నుంచి నెహ్రూ బొమ్మ సెంటర్ వరకు రోడ్డు తవ్వి వదిలేశారు. ఫలితంగా వంద రోజుల నుంచి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. పట్టణంలో నుంచి మంగళగిరి నుంచి విజయవాడ తిరిగే ఆర్‌టిసి బస్సులు రావడంలేదు. దీని వల్ల రైల్వేస్టేషన్, బస్టాండ్ వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఆటోలను ఆశ్రయిస్తే అధిక ఛార్జీలు చెల్లించాల్సి వస్తుంది. ఆర్‌టిసి ఊర్లోకి వచ్చేలా చేయడంతో పాటు తవ్వి వదిలేసిన రోడ్డును వెంటనే బాగు చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

CHANGE OF NAME

I, VELPURI BASAVAMMA
W/o.VELPURI SRINIVASA RAO(Old Name)
Resident of D.No.3-18,Pedaravuru Village,
Tenali Mandal, Guntur District, A.P.,
I have changed my name form
VELPURI BASAVAMMA to
KARETI BASAVAMMA(New Name)
W/o.VELPURI SRINIVASA RAO
Hence forth i will be Know as
KARETI BASAVAMMA
will be applicable for all purpose



మిర్చి నిల్వలు

		బ్యాగులు
మిర్చి దిగుమతి	:	37,400
మిర్చి ఎగుమతి	:	38,969
మిర్చి నిల్వ	:	13,072

మిర్చి ధరలు

	రూపాయలలో
334	9,000 - 23,300
నెం.5	16,500 - 19,000
273	12,000 - 22,000
341	11,000 - 20,000
సూపర్ 10	19,000 - 23,000
నాన్ ఎసి	
తేజ	9,000 - 24,500
బడిగి	10,000 - 25,000
దేవనూరు డీలక్స్	11,000 - 20,000
తాలుకాయలు	5,000 -14,000
ఎసి	
334	10,000 - 22,500
341	9,500 - 22,500
సూపర్ 10	20,700 - 20,700
తేజ	11,200 - 24,700
బడిగి	18,000 - 21,000
దేవనూరు డీలక్స్	18,500 - 18.500
తాలుకాయలు	8,500 -13,000

అయోధ్యరామిరెడ్డికి నిరసన సెగ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు తూర్పు నియోజకవర్గ అభివృద్ధి పనులను స్థానిక శాసన సభ్యులు మహమ్మద్ ముస్తఫాతో రాజ్య సభ సభ్యులు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి మంగళవారం పరిశీలించారు. సుద్ధపల్లి డొంక, ఆనంద్ పేట, సంగడిగుంట పరిసర ప్రాంతాల్లో స్థానిక శాసన సభ్యులు మహమ్మద్ ముస్తఫాతో కలిసి పర్యటించారు.. ఈ సందర్భంగా డ్రైనేజీ పనులను అదేవిధంగా పీకలవాగును పరిశీలించారు. గుంటూరులో డ్రైన్ల సమస్యలపై అల్లాడుతున్న ప్రజలకు కనీస ఉపశమనం కల్పించాలని పలువురు స్థానికులు మంగళవారం ఎంపి ఆళ్ల అయోధ్య రామిరెడ్డికి మొరపెట్టుకున్నారు.ఎమ్మెల్యే ముస్తాఫా తమ సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. సలాం అనేవ్యక్తి ఎంపి ఎదుట కాల్వలోకి దిగి నిత్యం తాము ఇదే దుస్థితిని ఎదుర్కొంటున్నామని నిరసన తెలిపారు. కబాడ గూడెంలో పీకల వాగు ద్వారా సమస్యలు వస్తున్నా 9 ఏళ్లుగా ఎమ్మెల్యేను నిలదీశారు. అగ్రకులాల వారి బజార్లను అభివృద్ధి చేస్తున్నారని, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీలను పట్టించుకోవడం లేదన్నారు. మీ సమస్యలను వెంటనేపట్టించుకుని పరిష్కరిస్తామని ఎంపి వారికి హామీ ఇచ్చారు. అనంతరం మీడియాతో అయోధ్య రామిరెడ్డి మాట్లాడుతూ గత 70 ఏళ్లలో జరగని అభివృద్ధి వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరుగుతుందన్నారు. ప్రతిపక్షాలు వారి ఉనికి కోసం చేసే ప్రయత్నాలపై స్పందించాల్సిన అవసరం లేదన్నారు.. ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ వనమా బాల వజ్రబాబు, నగర తూర్పు నియోజకవర్గ వైసిపి నాయకురాలు నూరి ఫాతిమా పాల్గొన్నారు.

మేయర్‌కు అందని పిలుపు

ఎంపి ఆళ్ల అయోధ్యరామిరెడ్డి పర్యటనకు సంబంధించి మేయర్ కావటి మనోహర్‌నాయుడును ఎవ్వరూ ఆహ్వానించలేదు. ఆయనకు కనీస సమాచారం ఇవ్వలేదని తెలిసింది. కార్పొరేషన్ అధికారులు, ఎమ్మెల్యే, ఎంపి ఎవ్వరూ మేయర్‌ను పట్టించుకోకుండా నియోజకవర్గంలో పర్యటించారు. ఈ అంశంపై మేయర్‌ను ప్రశ్నించగా ఈ పర్యటన సంబంధించి తనకు సమాచారం లేదన్నారు.

డాక్యుమెంట్స్ పోయినవి

గుంటూరు సిటీ విద్యానగర్ ఫస్ట్ లైన్, కె.వి.సి హైట్స్ కాపురస్తుడు అయిన వెల్లూరి సుబ్బారావు అను నా తాలూకు ఆస్తి అయిన గొరంట్ల గ్రామ తాలూకా డి.నెం.307,308/ఎ బాపతు చ.గ.204లు చదరపుగజముల స్థలము తాలూకా లింక్ దస్తావేజు అయిన ది.20-12-2004 శ్రీ గుంటూరు జిల్లా వారి కార్యాలయములో దస్తావేజు నెం.16848/2004 గా రిజిస్టరు కాబడిన దస్తావేజును మరియు మరికొన్ని కాగితాలను తీసుకొని పండ్ల మార్కెట్ మునిసిపాలిటి కార్యాలయము దగ్గరకి వెళ్ళి వచ్చుచుండగా సదరు పైన తెలిపలిన దస్తావేజు పోయినది. కనుక ఎవరికైన దొరికిన యెడల తెచ్చియివ్వగలరు. పైన తెలిపిన చిరునామాలో ఇవ్వగలరు. **సెల్.నెం.9948500871**

అప్పీలు నోటీసు
మహారాజశ్రీ సత్తెనపల్లి సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
సి.యం.ఎ.10/2017

బిట్వీన్:
వేగేశన మధుమూర్తి ...అప్పిలెంట్
మరియు
1.చల్లా వీరారెడ్డి మరియు 5గురు
నోసిల్ క్రాప్ ప్రొటక్షన్, విజయవాడ ...రెస్పాండెంట్స్టు

రెస్పాండెంట్లు:
4)చల్లా శ్రీదేవి భర్త.లేటు గోవిందరెడ్డి, హిందువు, వయస్సు:40సం॥లు, వ్యవసాయము
5)చల్లా అనిత తండ్రి.లేటు గోవిందరెడ్డి, హిందువు, వయస్సు:23సం॥లు, విద్యార్థి
6)చల్లా నిఖిత తండ్రి.లేటు గోవిందరెడ్డి, హిందువు, వయస్సు:20సం॥లు, విద్యార్థి

4 నుండి 6 వారల రెసిడెంట్: డోర్.నెం.15-184, న్యూ నల్లపాడు, నల్లపాడు మండలం, గుంటూరు జిల్లా

పై వారికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా మీపై సత్తెనపల్లి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టు ఓ.యస్.నెం.89/17 లో ఐ.ఎ.415/17లో కోర్టువారు ఇచ్చిన తీర్పుపై పై నెంబర్లు అప్పీలు చేయగా, అప్పీలులో మీ నోటీసు నిమిత్తం ది.21-07-2023వ తేదీకి వాయిదా అయి ఉన్నది. కనుక వాయిదా రోజున ఉదయం గం. 10-30ని॥లకు మీరు స్వయంగా గాని లేక ప్లీడరుగారి ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల మీ పరోక్షమందు అప్పీలు తీర్మానము జరుగునని తెలుసుకొనగలరు.

(కోర్టు వారి అనుమతితో)

వాయిదా ది.21-07-2023వ తేదీన
నోట్:ఈ ప్రకటన దాఖలు చేయు నిమిత్తం ది.03-07-2023 వాయిదా అయి ఉన్నది.

సం/-
డి.బాపయ్య చౌదరి
అప్పిలెంట్ తరపు అడ్వకేట్, సత్తెనపల్లి.

అప్పీలు నోటీసు
మహారాజశ్రీ సత్తెనపల్లి సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
సి.యం.ఎ.11/2017

బిట్వీన్:
వేగేశన మధుమూర్తి ...అప్పిలెంట్
మరియు
1.చల్లా వీరారెడ్డి మరియు 5గురు
నోసిల్ క్రాప్ ప్రొటక్షన్, విజయవాడ ...రెస్పాండెంట్స్టు

రెస్పాండెంట్లు:
4)చల్లా శ్రీదేవి భర్త.లేటు గోవిందరెడ్డి, హిందువు, వయస్సు:40సం॥లు, వ్యవసాయము
5)చల్లా అనిత తండ్రి.లేటు గోవిందరెడ్డి, హిందువు, వయస్సు:23సం॥లు, విద్యార్థి
6)చల్లా నిఖిత తండ్రి.లేటు గోవిందరెడ్డి, హిందువు, వయస్సు:20సం॥లు, విద్యార్థి

4 నుండి 6 వారల రెసిడెంట్: డోర్.నెం.15-184, న్యూ నల్లపాడు, నల్లపాడు మండలం, గుంటూరు జిల్లా

పై వారికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా మీపై సత్తెనపల్లి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టు ఓ.యస్.నెం.89/17 లో ఐ.ఎ.416/17లో కోర్టువారు ఇచ్చిన తీర్పుపై పై నెంబర్లు అప్పీలు చేయగా, అప్పీలులో మీ నోటీసు నిమిత్తం ది.21-07-2023వ తేదీకి వాయిదా అయి ఉన్నది. కనుక వాయిదా రోజున ఉదయం గం. 10-30ని॥లకు మీరు స్వయంగా గాని లేక ప్లీడరుగారి ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల మీ పరోక్షమందు అప్పీలు తీర్మానము జరుగునని తెలుసుకొనగలరు.

(కోర్టు వారి అనుమతితో)

వాయిదా ది.21-07-2023వ తేదీన
నోట్:ఈ ప్రకటన దాఖలు చేయు నిమిత్తం ది.03-07-2023 వాయిదా అయి ఉన్నది.

సం/-
డి.బాపయ్య చౌదరి
అప్పిలెంట్ తరపు అడ్వకేట్, సత్తెనపల్లి.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, TENALI
O.S.No.162/2023

Between:
Bank of Indai, Chenchupet Branch, Tenali
Rep.by its Senior Branch Manager
...Petitioner/Plaintiff
And
Kodali Maliikarjuna Rao,
S/o. Bheemeswa Rao, aged about 30 years, Occ:Goldsmith, D.No.3-132-1,
P.K.Nagar, Jaggadaguntapalem, Tenali
...Respondent/Defendant

NOTICE

పై నెంబరు దావాలో ఓ.యస్.నెం.162/2023 మీకు కోర్టు ద్వారాను, రిజిష్టర్డు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు సమన్లు చేయించిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు చేయవలసినదిగా కోర్టు వారు ఆర్డరు వేస్తూ ది.24-07-2023న వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదా రోజు అనగా ది.24-07-2023న ఉదయం గం.10-30 నిమిషములకు మీరు స్వయంగా గానీ, మీ తరుపున లాయరు గారి ద్వారా గానీ కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావా మరియు పైన తెల్పిన పిటీషనులో మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా తేది:24-07-2023
తెనాలి,
తేది:28-06-2023

గొరికపూడి బాబూరావు,
వాది తరుపున న్యాయవాది, తెనాలి,
సెల్.నెం.**94407 40044**.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, TENALI
O.S.No.163/2023

Between:
Bank of Indai, Chenchupet Branch, Tenali
Rep.by its Senior Branch Manager
...Petitioner/Plaintiff
And
Gudiwada Anka Nagesh,
S/o.Adi Narayana, aged about 27 years,
Occ:Goldsmith, D.No.21-18-01,
Depot Road, Ramalingeswarapet, Tenali
...Respondent/Defendant

NOTICE

పై నెంబరు దావాలో ఓ.యస్.నెం.163/2023 మీకు కోర్టు ద్వారాను, రిజిష్టర్డు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు సమన్లు చేయించిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు చేయవలసినదిగా కోర్టు వారు ఆర్డరు వేస్తూ ది.25-07-2023న వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదా రోజు అనగా ది.25-07-2023న ఉదయం గం.10-30 నిమిషములకు మీరు స్వయంగా గానీ, మీ తరుపున లాయరు గారి ద్వారా గానీ కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావా మరియు పైన తెల్పిన పిటీషనులో మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా తేది:25-07-2023
తెనాలి,
తేది:28-06-2023

గొరికపూడి బాబూరావు,
వాది తరుపున న్యాయవాది, తెనాలి,
సెల్.నెం.**94407 40044**.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, TENALI
O.S.No.161/2023

Between:
Bank of Indai, Chenchupet Branch, Tenali
Rep.by its Senior Branch Manager
...Petitioner/Plaintiff
And
Goithi Raj Bharath, S/o. Venkateswara Rao, aged about 38 years,
Occ:Goldsmith, D.No.19-6-2,
Abraham Street, Muthimsettypalem, Tenali
...Respondent/Defendant

NOTICE

పై నెంబరు దావాలో ఓ.యస్.నెం.161/2023 మీకు కోర్టు ద్వారాను, రిజిష్టర్డు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు సమన్లు చేయించిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు చేయవలసినదిగా కోర్టు వారు ఆర్డరు వేస్తూ ది.25-07-2023న వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదా రోజు అనగా ది.25-07-2023న ఉదయం గం.10-30 నిమిషములకు మీరు స్వయంగా గానీ, మీ తరుపున లాయరు గారి ద్వారా గానీ కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావా మరియు పైన తెల్పిన పిటీషనులో మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా తేది:25-07-2023
తెనాలి,
తేది:28-06-2023

గొరికపూడి బాబూరావు,
వాది తరుపున న్యాయవాది, తెనాలి,
సెల్.నెం.**94407 40044**.

బహిరంగ ప్రకటన
మహారాజశ్రీ చిలకలూరిపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
O.S.No.55/2020

Between:
Smt Vadithe Manga Bai, ...Plaintiff
Vs
Sri Ramavathu Nageswara Rao Naik & 7 Others ....Defendants

To,
6 వ ప్రతివాది:
Smt Banavathu Aruna Bai,
W/o Yamuna Naik, Hindu, aged about 37 years, House wife, R/o Door No.2-544, C/o Hema Naik, Biksham Kottu Center, Sugali Colony, Chilakaluripet Town & Mandal, Palnadu District (Old Guntur District)

పై నెంబరు దావాలో 6వ ప్రతివాది అయిన మీరు పై కోర్టు నుండి అనేక మార్లు నోటీసులు సమన్లు పంపిననూ మీకు ముట్టక/ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సదరు పై దావాలో నోటీసు/సమన్లు నిమిత్తము శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయటమైనది. వాయిదా 21-07-2023 వ తేదీ అయియున్నది. కావున మీరు పై దావా వాయిదా రోజు అనగా ది.21-07-2023న ఉదయం గం॥ 10-30ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, మీ తరుపు లాయరు గారి ద్వారా గానీ హాజరై మీయొక్క వాదనకు అనుగుణముగా సమాధానము మరి ఏదేని కౌంటర్ క్లెయిమ్ వంటి ఆక్షేపణలను తెలుపుకోగలరు. లేనిచో మీ పరోక్షములో దావా తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయటమైనది.

వాయిదా తేది:21-07-2023

ఇట్లు
కొడాలి నాగేశ్వరరావు,
వాది తరపు న్యాయవాది, చిలకలూరిపేట.



వివరాలు చెబుతున్న సిపిఎం నాయకులు

అక్రమ నిర్మాణాన్ని ఆపకుంటే ఉద్యమం

అక్రమార్కులకే వత్తాసుగా తహశీల్దార్ : సిపిఎం

ప్రజాశక్తి - వినుకొండ

పట్టణంలోని వెన్నుపూస కాలనీలో చేపట్టిన అక్రమ నిర్మాణ పనులను వెంటనే నిలిపేసి గత 15 ఏళ్లగా అక్కడ నివాసం ఉంటున్న షేక్ రంజాన్‌బికి న్యాయం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కె.హనుమంత్‌రెడ్డి, పట్టణ కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక సిపిఎం కాలనీలో మంగళశారం విలేకర్లతో మాట్లాడారు. వెన్నుపూస కాలనీలోని సర్వేనెంబర్ 333లో 4.18 ఎకరాల ప్రభుత్వ భూమిని 2005లో భూ పోరాటంలో భాగంగా సిపిఎం ఆధ్వర్యంలో పేదలు ఆక్రమించి నివాసం ఉంటున్నారని చెప్పారు. ఇందులో రెండు సెంట్లు స్థలంలో రంజాన్ బి నివాసం ఉంటున్నారని, సర్వేనెంబర్ 329లో 26 ఎకరాలు ఉండగా వైసిపి నాయకుడు విడతల అన్నబాబు రెండు సెంట్లు ఉన్నట్లు టౌన్ సర్వే సర్టిఫికెట్ పుట్టించి, పిడతల వెంకటరత్నంకు మరో రెండు సెంట్లు ఉన్నట్లు నకిలీ పత్రాలు సృష్టించారని తెలిపారు. మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు దేవదాసు అండతో దౌర్జన్యం చేసి రంజాన్‌బిని ఆ స్థలం నుండి నెట్టేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని చెప్పారు. ప్రభుత్వ భూమికి నకిలీ సర్టిఫికెట్ పుట్టించి వైసిపి నాయకులు చేస్తున్న దౌర్జన్యంపై తహశీల్దార్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని, వైసిపి నాయకుల ఒత్తిడికి గురై ఆక్రమణదారులకే వత్తాసు పలుకుతున్నారని విమర్శించారు. వెన్నుపూస కాలనీ వాగు పోరంబోకు స్థలానికి సర్వే రిపోర్ట్ ఇచ్చిన సర్వేయర్‌ను సస్పెండ్ చేసి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. తహశీల్దార్ ఇప్పటికైనా జోక్యం చేసుకొని అక్రమ నిర్మాణాన్ని నిలిపేయకుంటే ఉద్యమం తప్పదని హెచ్చరించారు.



పార్శిల్ కార్యాలయంలో తనిఖీలు చేస్తున్న అధికారులు

దుకాణాల ఎదుట ధర బోర్డు పెట్టండి

ప్రజాశక్తి - పల్నాడుజిల్లా కరస్పాండెంట్

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలోని పలు విత్తన దుకాణాలు, రవాణా కార్యాలయాల్లో సహాయ వ్యవసాయ సంచాలకులు పి.మస్తానమ్మ, మండల వ్యవసాయ అధికారి వి.నరేంద్రబాబు మంగళవారం తనిఖీలు చేపట్టారు. ఎంఆర్‌పికి మించి అమ్మితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకి కనిపించే విధంగా విత్తన ధరల పట్టికను దుకాణం ఎదుట ఏర్పాటు చేయాలన్నారు. తనిఖీల్లో విఎఎలు ఎం.బోస్, పి.పవన్ కుమార్ పాల్గొన్నారు.

30న మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి - చిలకలూరిపేట

చిలకలూరిపేట మున్సిపల్ కౌన్సిల్ సమావేశం 30వ తేదీన ఉదయం 11 గంటలకు కౌన్సిల్ హాలులో నిర్వహిస్తామని చైర్మన్ ఎస్.కె.రఫానీ మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఎజెండాలోని 99 అంశాలపై సమావేశంలో చర్చించాల్సి ఉందని, కౌన్సిలర్లు, అధికారులు తప్పనిసరిగా హాజరవ్వాలని పేర్కొన్నారు.

పేదలపై కందిపప్పు భారం రూ.2.39 కోట్లు!

- మూణ్ణెల్లుగా నిలిచిన సరఫరా
- తమకు రావడం లేదంటున్న డీలర్లు
- బహిరంగ మార్కెట్లో అధిక ధరకు తప్పని కొనుగోలు

ప్రజాశక్తి - చిలకలూరిపేట



ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వార సరఫరా అవ్వాల్సిన కందిపప్పు కోసం పేదలు నెలల తరబడి నిరీక్షిస్తున్నారు. బహిరంగ మార్కెట్‌లో కిలో కందిపప్పు రూ.140 వరకు ఉండగా రేషన్ ద్వారా రూ.67కే ప్రభుత్వం సరఫరా చేస్తోంది. గోదుమ పిండి మార్కెట్లో కిలో రూ.50 కాగా రేషన్ ద్వారా రూ.15కు, పంచదార రూ.40-45 వరకు ఉండగా రేషన్‌లో రూ.33కు విక్రయిస్తారు. బహిరంగ మార్కెట్లో ధరలు అధికంగా ఉండడంతో సామాన్యులంతా రేషన్ ద్వారా సరఫరా అయ్యే సరుకుల మీద ఆధారపడుతున్నారు. అయితే చిలకలూరిపేటకు నాలుగు నెలలుగా కందిపప్పు సరఫరా కావడం లేదు. దీనిఐ డీలర్లను సంప్రదింగా తమకే సరఫరా లేదనే సమాధానం వస్తోంది. దీంతో పేదలు అధిక ధరలు భరించి బహిరంగ మార్కెట్లోనే కొనుగోలు చేయాల్సి వస్తోంది. అయితే ఒక్కో నెలలో ఒక్కో మండలానికి 20 శాతం చొప్పున మాత్రం కందిపప్పు సరఫరా చేస్తూ సరిపెడుతున్నారని తెలిసింది.

చిలకలూరిపేట పట్టణ, మండలంలోని గ్రామాల పరిధిలో 42 వేల బియ్యం కార్డులున్నాయి. నియోజవకర్గం మొత్తంగా వీటి సంఖ్య 82 వేల వరకూ ఉంటుంది. ఒక్కో కార్డుకు కిలో లెక్కన ప్రతినెలా నియోజకవర్గానికి 8.2 టన్నుల కందిపప్పు సరఫరా కావాల్సి ఉంది. సరఫరా అవ్వని కారణంగా కార్డుదారులు బహిరంగ మార్కెట్లో కొనుగోలు చేస్తున్నారు. దీంతో కిలోకు రూ.73 వరకూ పేదలు భారాన్ని భరిస్తున్నారు. ఒక్కో కార్డుదారు నాలుగు నెలలుకు రూ.292 అదనపు భారాన్ని భరించారు. నియోజకవర్గం మొత్తంగా ఈ భారం ఈ నాలుగు నెలల్లో రూ.2 కోట్ల 39 లక్షల 44 వేలుగా ఉంది. జులై నెలకు సంబంధించిన డీడీలనూ కేవలం బియ్యం, పంచదారకే డీలర్లు చెల్లించినట్లు సమాచారం. ఒకవైపు బక్రీదు నేపథ్యంలో రేషన్ సరుకులు పెంచి ఇవ్వాలనే డిమాండ్ వ్యక్తమవుతుండగా ఈనెలా పరిమితంగానే సరుకుల సరఫరా చేస్తారనే సమాచారం పేదల్లో నిరాశ కలిగిస్తోంది.

మహిళల పట్ల వివక్ష, వేధింపులకు అడ్డుకట్ట వేయాలి

కలెక్టర్‌కు శ్రామిక మహిళ, అంగన్వాడీ యూనియన్ వినతి



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న శివకుమారి, మల్లీశ్వరి

ప్రజాశక్తి - పల్నాడుజిల్లా కరస్పాండెంట్

శ్రామిక మహిళల పట్ల వివక్షకు అడ్డుకట్ట వేసి మహిళలు పనిచేసే ప్రదేశాల్లో మెరుగైన వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని శ్రామిక మహిళ సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి.శివకుమారి, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటూరు మల్లీశ్వరి కోరారు. ఈ మేరకు పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్‌కు మంగళవారం వినతిపత్రం ఇచ్చారు. శివకుమారి మాట్లాడుతూ మహిళల పని ప్రదేశాల్లో ఫిర్యాదుల కమిటీలు ఏర్పాటు చేయాలని కోరారు. సంఘటిత అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న మహిళల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో పని ప్రదేశాలలో మహిళల పట్ల లైంగిక వేధింపులు ఎక్కువ అవుతున్నాయని, వాటి వల్ల మహిళలు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని చెప్పారు. శ్రామిక మహిళల పట్ల వేధింపులు, వివక్ష అనేక రూపాల్లో కొనసాగుతోందన్నారు. సమాన పనికి సమాన వేతన చట్టం ఉన్నా అనేక రంగాల్లో ఇది అమలు కావడం లేదని చెప్పారు. ప్రభుత్వ ప్రైవేటు సంస్థలలో మహిళలకు ప్రత్యేక వ్యక్తిగత మరుగుదొడ్లు, విశ్రాంతి గదులు, శిశు భద్రత కేంద్రం, తాగునీరు, ఇతర భద్రత సౌకర్యాలు లేక శ్రామిక మహిళలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. విద్యార్థినులు, మహిళలపై ప్రతి ఏటా దాడులు పెరుగుతున్నాయన్నారు. 2013లో వచ్చిన లైంగిక వేధింపుల నిరోధక చట్టం సక్రమంగా అమలు జరగడం లేదని, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులు నివారణకు నోడల్ అధికారులను నియమించాల్సి ఉన్నా నియమించలేదని, అంతర్గత కమిటీలు లేవని, అరకొరా ఉన్నా నామమాత్రంగా పని చేస్తున్నాయని వివరించారు. మహిళల పని ప్రదేశాల్లో కంప్లైంట్ కమిటీలు ఏర్పాటు చేయాలని కోరారు.



తహశీల్దార్ కార్యాలయ భవన నిర్మాణాన్ని పరిశీలించిన మంత్రి రాంబాబు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్ : సత్తెనపల్లి నూతన తహశీల్దార్ కార్యాలయ భవనాన్ని రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు మంగళవారం పరిశీలించారు. పనులు ఎంత మేరకు పూర్తయిందో అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యాలయానికి వచ్చే మార్గాన్ని, వసతులను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆయనవెంట తహశీల్దార్ సురేష్, వైసిపి మండల కన్వీనర్ ఆర్.పురుషోత్తమరావు, వ్యవసాయ సలహా మండలి సభ్యులు కె.విజయభాస్కర్‌రెడ్డి, ఉన్నారు.

ఒకటి నుంచి జగనన్న సురక్ష

ప్రజాశక్తి - పెదకూరపాడు : జులై 1వ తేదీ నుంచి జగనన్న సురక్ష అమలవుతుందని ఎంపిడిఒ నరసింహారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒకటవ తేదీన తాళ్లూరు జలాల్పురం, 4న కాశిపాడు ఖమ్మంపాడు, 6న బలుసుపాడు, పాటిబండ్ల, 11న గారపాడు, హుస్సేన్ నగరం, 13న ముస్తాపురం, లింగంగుంట్ల, 18న పెదకూరపాడు-1,2, 20న పెదకూరపాడు-3, లగడపాడులో రెండు బృందాలుగా తిరుగుతామని పేర్కొన్నారు.

ప్రభుత్వాస్పత్రికి మరో రూ.57 కోట్లు మంజూరు

- 200 పడకలతో విస్తరణతోపాటు తల్లీపిల్లల విభాగం
- ఎంఆర్ఐ, సిటీ స్కానింగ్ పరికరాలు ఏర్పాటు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - పల్నాడుజిల్లా కరస్పాండెంట్

పట్టణం సమీపంలోని లింగంగుంట జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను అందుబాటులోకి తెస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇందుకుగాను రూ.57 కోట్లు మంజూరైనట్లు చెప్పారు. మరో 200 పడకలతో విస్తరణ, తల్లీపిల్లల ప్రత్యేక విభాగం, ఎంఆర్ఐ స్కానింగ్, సిటీ స్కానింగ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఆస్పత్రి ప్రాంగణంలోని 4 ఎకరాల స్థలాన్ని సూపరింటెండెంట్, ఎపిఎంఎస్ఐడిసి అధికారులతో కలిసి ఎమ్మెల్యే మంగళవారం పరిశీలించారు. 200 పడకలతో ఆస్పత్రిని ప్రారంభించామని, 25 మంది వైద్య సిబ్బంది, 1500 మంది వైద్య విద్యార్థులను నియమించినట్లు చెప్పారు. 700-1500 ఓపీలతో, 250 మంది ఇన్‌పేషెంట్లతో ఆస్పత్రి నడుస్తోందని చెప్పారు. నూతన విస్తరణలో మరో 200 పడకలు, పాత ప్రభుత్వ హాస్పటల్ లో 100 పడకలతో జిల్లాకేంద్రంలో ప్రభుత్వ హాస్పటల్లో మొత్తం 500 పడకలతో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ శేషిరెడ్డి, డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

ఎస్సీ, ఎస్టీ రైతులకు విత్తనాలు పంపిణీ

ఎస్సీ, ఎస్టీ రైతులకు మిర్చి, ఇతర కూరగాయల విత్తనాలను కలెక్టరేట్‌లో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కలెక్టర్ ఎల్.శివశంకర్ మంగళవారం అందించారు. కలెక్టరేట్‌లోని స్పందన హాలులో ఉద్యానశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'మిరప పంటలో మెరుగైన వ్యవసాయ పద్ధతులపై శిక్షణ'లో భాగంగా వీటిని పంపిణీ చేశారు. భారతీయ ఉద్యాన పరిశోధనా సంస్థ (ఐఐహెచ్ఆర్) అభివృద్ధి చేసిన మిరప విత్తనాలు, ఇతర కూరగాయలతో కూడిన కిట్టును అందించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మిర్చి సాగు విస్తీర్ణం 1.25 లక్షల ఎకరాల నుండి 1.75 లక్షల ఎకరాలకు పెరగనుందని, అందుకు తగ్గట్టు విత్తన సేకరణ, పంపిణీకి సిద్ధంగా ఉన్నామని అన్నారు. నేల స్వభావానికి అనుకూలంగా వుండే పంటల సాగుతోపాటు నేల ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు పంట మార్పిడి చేయాలని సూచించారు. విత్తన దుకాణాల్లో తనిఖీలు చేస్తున్నామని, ఇవింకా ముమ్మరం అవుతాయని చెప్పారు. ప్రతి సోమవారం 'రైతుకు వందనం' అనే కార్యక్రమం ద్వారా నియోజకవర్గానికి ఒక ఆదర్శ రైతును ఎంపిక చేసి, వారి విజయ గాథలు అధికారులు, తోటి రైతులకు తెలియజేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత రెండు సీజన్లుగా మిర్చి పంట దిగుబడి తగ్గుదలకు కారణమవుతున్న తామర పురుగుపై ఐఐహెచ్ఆర్ విత్తనాలతో విజయం సాధించి రైతులంతా మంచి లాభాలు ఆర్జించాలని ఆకాంక్షించారు. ఉద్యాన రైతులకు డ్రోన్లను ప్రభుత్వం అందిస్తోందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖాధికారి బెన్నీ, జిల్లా వ్యవసాయ అధికారి మురళి, ఐఐహెచ్ఆర్ శాస్త్రవేత్తలు శ్రీధర్, నరేశ్, జయంతి మాల పాల్గొన్నారు.

ప్రజాశక్తి
గుంటూరు
5
బుధవారం 28 జూన్ 2023

టిడిపి నేత నశీర్ అరెస్టు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

టిడిపి తూర్పు నియోజకవర్గం ఇన్‌ఛార్జి నశీర్ అహ్మద్‌ను పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. పొన్నూరు రోడ్డులో పర్యటిస్తున్న రాజ్యసభ సభ్యుడు ఆళ్ల అయోధ్యరామిరెడ్డిని కలిసేందుకు వెళ్తున్న నశీర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తాను అయోధ్యరామిరెడ్డిని కలిసి పొన్నూరు రోడ్డు అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరేందుకు వెళ్తుండగా ఎమ్మెల్యే ముస్తాఫా ఆదేశాలతో పోలీసులు అరెస్టు చేశారని నశీర్ ఆరోపించారు. పొన్నూరు రోడ్డు దుస్థితికి ఎమ్మెల్యే ముస్తాఫా ప్రధాన కారకుడని ఆయన ఆరోపించారు. గత నాలుగు సంవత్సరాల నుంచి ప్రజలు, ప్రతిపక్ష పార్టీలు ఎన్ని సార్లు ఎంత మంది మంత్రులకు, అధికారులను సంప్రదించినా తట్టమట్టి వేసి గుంతలుపూడ్చిన దాఖలా లులేవన్నారు.

పన్ను చెల్లింపునకు 3 రోజులే గడువు

ప్రజాశక్తి-గుంటూరు

ఆస్తి పన్నుపై వడ్డీ లేకుండా చెల్లించడానికి 3 రోజులే గడువు ఉందని, పన్ను బకాయిదార్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వడ్డీ లేకుండా పన్ను చెల్లించాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24 మొదటి అర్ధ సంవత్సరానికి వడ్డీ లేకుండా ఆస్తి పన్ను చెల్లించ డానికి ఈ నెలాఖరు వరకే గడువు ఉందన్నారు. జులై 1 నుండి రూ.100కి రూ.2ల వడ్డీ ఉంటుందన్నారు. ఇప్పటికే డిమాండ్ నోటీసులు సచివాలయాల వారీగా పంపిణీ చేయడం జరిగిందని, వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శి ద్వారా తీసుకో వాలని సూచించారు. భారత్ పేటలోని 140, పెద్ద పలకలూరు రోడ్ లోని 106, వసంతరాయపురం మెయిన్ రోడ్ లోని 148 వార్డ్ సచివాలయాల్లో ఏర్పాటు చేసిన క్యాష్ కౌంటర్లలో కూడా పన్ను చెల్లించవచ్చని తెలిపారు.

ప్రతిఘటన మొదలైంది

సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు

ప్రజాశక్తి-తాడేపల్లి

తాము నివాసం ఉంటున్న చోటనే స్థలాలకు పట్టాలిచ్చి రెగ్యులరైజేషన్ చేయాలని తాడేపల్లిలో నివశిస్తున్న వివిధ ప్రాంతాల నుంచి ప్రతిఘటన మొదలైందని సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు తెలిపారు. మంగళవారం తాడేపల్లి సుందరయ్యనగర్‌లో జరిగిన ఇళ్ల స్థలాల బాధితుల విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశానికి కొట్టె కరుణాకరరావు అధ్యక్షత వహించారు. కమ్యూనిస్టులు ముఖ్యంగా సిపిఎం పోరాటం వల్ల మంగళగిరి నియోజకవర్గంలో 12 వేల మందికి ఇళ్లస్థలాలు దక్కాయని వివరించారు. ఆ స్థలాలకు పట్టాలిచ్చి జగన్ తన చిత్తశుద్ధి నిరూపించుకోవాలని కోరారు. కోర్టు తీర్పు పెండింగ్‌లో ఉన్న స్థలాలను ఎలా పంచుతారనే అనుమానం ప్రజల్లో ఉందని చెప్పారు. అక్కడకు వెళ్లి పేదలు ఇళ్లు వేసుకోగలరా అని ఆలోచించుకోవాలని కోరారు. మరో ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఈ ప్రభుత్వం కేటాయించిన


మాట్లాడుతున్న పాశం రామారావు

స్థలాలను రాజధాని ఉపయోగిస్తామని చెబితే ఏం చేయాలని ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చిన సంగతిని చెప్పారు. తాడేపల్లిలో పెద్దఎత్తున పేదలు ఉంటున్న ఇళ్లను తొలగించి బ్యూటీఫికేషన్ కోసం వినియోగిస్తారా అని అడిగారు. పట్టణంలోని అమరారెడ్డినగర్, సుందరయ్యనగర్, కృష్ణావేణినగర్, ఇరిగేషన్, కొండ పోరంబోకు, రైల్వే స్థలాల్లో ఉంటున్న వారికి పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. ఉన్న ఇంటిని వదిలిపెడితే పేదల భవిష్యత్తు అంధకారం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు, కె.ఉషారాణి, పి.గిరిజ, బి.రామారావు, రామచంద్రరావు, బాష తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం వైఖరి సమంజసం కాదు

అమరావతి నిర్మాణానికి మోడీ శంకుస్థాపన చేసిన ప్రదేశంలో రాజధాని రైతుల నిరసన

ప్రజాశక్తి - తుళ్లూరు

అమరావతి రాజధానిలో ఆర్ - 5 జోన్ అంశం కోర్టులో ఉన్నప్పటికీ కేంద్రం దాన్ని ఏ మాత్రం పరిగణనలోకి తీసుకోకపోవడం సమంజసం కాదని రాజధాని రైతులు వాపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అడిగిందే తడవుగా ఆర్ - 5 జోన్ లో గృహ నిర్మాణ పనులకు కేంద్రం రూ705 కోట్లు కేటాయించడాన్ని వ్యతిరేకిస్తూ ఉద్దండరాయునిపాలెంలో మోడీ రాజధాని నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ప్రదేశంలో మంగళవారం నిరసన తెలిపారు. కోర్టులో పెండింగ్ లో ఉన్న ఆర్ - 5 జోన్ అంశం పై ప్రభుత్వాలు ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని రైతులు కోరారు. తాము పేదలకు వ్యతిరేకం కాదన్నారు.మోడీ శంకుస్థాపన చేసిన ప్రదేశం అడవిని తలపిస్తోందని, తాగి పడేసిన మద్యం బాటిళ్ల తో అపరిశుభ్రంగా ఉందని మహిళలు ఆవేదన వ్యక్తంచేశారు. సెక్యూరిటీ గార్డులను కూడా తొలగించారని, సి ఆర్‌డిఎ అధికారులు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. రైతులు రాజధాని నిర్మాణానికి పచ్చని పొలాలు ఇస్తే



వాటిలో పిచ్చి చెట్లు పెరుగుతున్నాయని, పశువులు తిరుగుతుండడం కలచి వేస్తోందని అన్నారు. మందడం, రాయపూడి, వెలగపూడి, అనంతవరం, ఉద్దండరాయునిపాలెం తదితర గ్రామాలకు చెందిన రైతులు, మహిళలు నిరసనలో పాల్గొన్నారు.

1288వ రోజుకు ఆందోళనలు : రాష్ట్ర ఏకైక రాజధానిగా అమరావతిని కొనసాగించాలంటూ రైతులు, మహిళలు,రైతు కూలీలు చేస్తున్న దీక్షలు మంగళవారంతో 1288 వ రోజుకు చేరాయి. తుళ్లూరు, అనంతవరం, నెక్కల్లు, వెలగపూడి ,వెంకటపాలెం తదితర గ్రామాల్లో దీక్షలు సాగాయి. అమరావతి వెలుగు కార్యక్రమంలో భాగంగా కొవ్వొత్తులు వెలిగించి బిల్డ్ అమరావతి - సేవ్ ఆంధ్రప్రదేశ్, కోర్టు తీర్పులను గౌరవించాలని నినాదాలు చేశారు.


మాట్లాడుతున్న ఎం.హరిబాబు

గ్రామ సభల ద్వారా గుర్తింపు కార్డులివ్వాలి

కౌలురైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు

ప్రజాశక్తి - దుగ్గిరాల

భూ యజమాని ఒప్పందంతో సంబంధం లేకుండా కౌలు రైతులందరినీ ప్రభుత్వమే గ్రామ సభల ద్వారా గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాగంటి హరిబాబు డిమాండ్ చేశారు. దుగ్గిరాల సంఘం కార్యాలయంలో భీమిరెడ్డి అమ్మిరెడ్డి అధ్యక్షతన జరిగిన కౌలు రైతుల మండల సమావేశాన్ని ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. భూ యజమానులు అంగీకరించకపోవడం వల్ల చాలా తక్కువ మందికే కౌలు గుర్తింపు కార్డులు వస్తున్నాయని, మిగిలిన వారందరూ రైతు భరోసా, ఈ -క్రాప్ బుకింగ్, పంట నష్టపరిహారాలు, పంట రుణాలు మొదలగు వాటికి దూరమయ్యారన్నారు. ఇప్పటికైనా చట్టంలో మార్పులు చేసి కౌలు రైతులందరినీ ప్రభుత్వం గుర్తించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం దేవాలయ భూముల కౌలు రైతులకు కూడా గుర్తింపు కార్డులు ఇవ్వకుండా అన్యాయం చేస్తుందని, కొంతమందికి గుర్తింపు కార్డులు వచ్చినా బ్యాంకు రుణాలు మాత్రం ఇవ్వడం లేదని విమర్శించారు. సంఘం జిల్లా కార్యదర్శి బైరగాని శ్రీనివాసరావు మాట్లాడుతూ గుర్తింపు కార్డులు పొందిన వారికి కూడా పంట రుణాలు ఇవ్వడానికి బ్యాంకులు భూ యజమానులు అంగీకారాన్ని కోరుతున్నారని, ఇది సిసిఆర్సి చట్టాన్ని ఉల్లంఘించడమేనని విమర్శించారు. సంఘం జిల్లా అధ్యక్షులు మన్నవ నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ గత ఖరీఫ్ ,రబీ పంటల కాలంలో భారీ వర్షాలు వలన తీవ్రంగా నష్టపోయిన రైతులకు, కౌలు రైతులకు వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని, శాస్త్రీయంగా కనీస మద్దతు ధరలను పెరిగిన ఖర్చులు కనుగుణంగా ప్రకటించాలని, వ్యవసాయ పంపు చెట్లకు విద్యుత్ మీటర్లు బిగించరాదని మొదలుకు సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 30 వ తేదీన విజయవాడలో జరిగే మహాధర్నాలో కౌలు రైతులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో కొండూరి విజయలక్ష్మి, తోకల రామారావు, కె. దావీదు ,రైతు సంఘం నాయకులు ఎస్. యోగేశ్వరరావు, వై .బ్రహ్మేశ్వర రావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జెట్టి బాలరాజు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో ఆశ వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించటానికి జిల్లా స్థాయిలో గ్రీవెన్స్ సమావేశం ఏర్పాటు చేయాలని ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎ.శ్రావణబాబుకు వినతిపత్రం అందచేశారు. జిల్లాలో పలు పిహెచ్‌సిలలో ఆశా వర్కర్లు సమస్యలు ఎదుర్కొంటున్నారని, అనధికారికంగా ఆశ వర్కర్లతో పనిచేయించటం, సొంతంగా ఫోన్లు కొనుక్కొని వాటిపై పనిచేయాలని ఒత్తిడి చేయటం, వేతన స్టేట్‌మెంట్లు ఆశా వర్కర్లే పిహెచ్‌సిల్లో అందించాలని చెప్పటం, వ్యాక్సిన్ బాక్సులు ఆశాలతో


డిఎంఅండ్ హెచ్‌కు వినతిపత్రం ఇస్తున్న యూనియన్ నాయకులు

తెప్పించటం తదితర సమస్యలు ఎదుర్కొంటున్నారని, వాటిని పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు వై.నేతాజి, జిల్లా అధక్ష, ప్రధాన కార్యదర్శులు కె.లక్ష్మీ, కె.జ్యోతి, నాయకులు ఎస్.ధనలక్ష్మి, వి.రేణుక, బి.ధనలక్ష్మి పాల్గొన్నారు.

జులై 10, 11 తేదీల్లో ధర్నా జయప్రదం చేయండి

ప్రజాశక్తి - మంగళగిరి : అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జూలై 10, 11 తేదీలలో జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు వేముల దుర్గారావు కోరారు. మంగళవారం మంగళగిరి సి డి పి ఓ కు వినతిపత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు. ఐసిడిఎస్‌కు బడ్జెట్ పెంచా లని, తెలంగాణ కన్నా అదనంగా వేతనం ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ ఇవ్వాలని తదితర డిమాండ్స్‌తో జరుగుతుందని తెలిపారు. మంగళగిరి ప్రాజెక్టు పరిధిలో ఉన్న అంగన్వాడీలు ధర్నా కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

నింగినంటిన టమాటా ధర!

ప్రజాశక్తి - మంగళగిరి



ప్రతికూరలో వేసే టమాటా ధర అమాంత ంగా పెరిగిపోయింది. మదనపల్లి, కర్ణాటక రాష్ట్రాల నుండి టమాట దిగుబడి వస్తుంది. ఈ సంవత్సరం వర్షాలు ఆలస్యంగా రావడం వలన లేత తోటలేసిన టమాట పొలాలు ఎండిపోయాయి. దీంతో ఒక్కసారిగా ధర పెరిగింది. మంగళగిరిలో గతవారం కేజీ టమాటా 4 2 రూపాయలు ఉండగా, ఈవారం కేజీ రూ.80 ధర పలుకుతుంది. రైతు బజార్లో టమాట స్టాలు మంగళవారం మూసివేశారు. కేజీ టమాట రూ.74కు విక్రయించాలని అధికారులు నిర్ణయించగా, ఆ రేటు నష్టం వస్తుందని టమాటా స్టాల్ నడిపేవారు మూసి వేశారు. దీంతో మంగళగిరి రైతు బజార్లో టమాటాలు విక్రయం ఆగిపోయింది. ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఇదిలా ఉండంగా బంగాళదుంప, దోసకాయ మినహా అన్ని కూరగాయలు రూ. 40 పైనే ధర పలుకుతుంది. వంకాయలు రూ.40, బెండ రూ. 45, బీరకాయ రూ.60, దొండకాయ రూ.30, గోరుచిక్కుడు రూ.45, క్యారెట్ రూ.75, పచ్చిమిర్చి రూ. 130 రూపాయలు కేజీ ధర పలుకుతుంది. ఇవి కూడా ఉదయం 7గంటల్లోకి వెళ్లిన వారికే కూరగాయలు దొరుకుతున్నాయి. కూరగాయల రేట్లు అమాంతంగా పెరిగిపోవడంతో సామాన్య ప్రజలు కూరలు అన్నం తినే రోజులు ఉండవని అనుకుంటున్నారు. పచ్చడితో తిందామన్న పచ్చిమిర్చి 130 రూపాయలు కేజీ ధర పలుకుతుందని వాపోతున్నారు.

జీతాలు చెల్లించకుంటే ప్రత్యక్ష కార్యాచరణ

ఎపి గురుకులాల ఉపాధ్యాయ సంఘం

ప్రజాశక్తి-గుంటూరు : ఆంధ్రప్రదేశ్ గురు కుల జూనియర్ కాలేజి సిబ్బందికి ఏప్రిల్ నుండి పెండింగ్‌లో ఉన్న జీతాలు జులై 1న చెల్లించకపోతే జులై 2వ తేదీ నుంచి ప్రత్యక్ష ఆందోళనకు దిగు తామని ఆంధ్రప్రదేష్ గురుకుల విద్యాలయాల ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు డి.మధుసూదనరావు స్పష్టం చేశారు. మంగళ వారం గుంటూరులో నిర్వహించిన ఎపిఆర్‌జెసి ప్రిన్సిపల్స్, సిబ్బంది సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మధుసూదనరావు మాట్లాడుతూ ఎపి గురుకుల జూనియర్ కాలేజిల్లో పనిచేస్తున్న దాదాపు 500 మంది సిబ్బందికి ప్రతి నెలా 1వ తేదీన జీతాలు ఇవ్వాలని పలుమార్లు విన్నవించినా ఫలితం లేదన్నారు. ఇంటర్ ఫలితాల్లో తమ విద్యార్థులు ప్రతి సంవత్సరం ప్రథమ స్థానంలో ఉంటున్నారని, అనేక మందిని ఐఎఎస్, ఐపిఎస్‌లుగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయుల పట్ల ఈ విధమైన వివక్ష తగదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి జీతాలు చెల్లించకుంటే జులై 2 నుంచి నల్ల బ్యాడ్జీలతో నిరసనలు, 9 నుంచి లంచ్‌అవర్ ప్రదర్శనలు, తదితర ప్రత్యక్ష కార్యాచరణకు పూనుకుంటామని తెలిపారు. సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి యు. సుధాకర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ డాక్టర్ పి.వి. మల్లేశ్వర్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న అసోసియేషన్ నాయకులు

బొజ్జా తారకం న్యాయ విజ్ఞాన కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

బాధితులకు అండగా ఉండేందుకు, న్యాయవాదులకు సామాజిక స్పృహ కల్పించేందుకు దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో బొజ్జా తారకం న్యాయ విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు హైకోర్టు న్యాయవాది, డిబిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు కొరివి వినయ్‌కుమార్ తెలిపారు. మంగళవారం బొజ్జాతారకం 84వ జయంతి సందర్భంగా మంగళవారం స్థానిక డిబిఎఫ్ కార్యాలయంలో న్యాయవిజ్ఞాన కేంద్రాన్ని వినయ్‌కుమార్ ప్రారంభించారు. బొజ్జా తారకం 50 ఏళ్లపాటు రాష్ట్రంలో పౌర, దళిత హక్కుల ఉద్యమాల్లో ఎంతో కృషి చేశారని, వారి స్ఫూర్తిని భావి తరాలకు అందించాలనే లక్ష్యంతో న్యాయ విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు అంగడాల పూర్ణచంద్రరావు, బిసి నేతలు ఉగ్గం సాంబశివరావు, వాల్మీకి శ్రీనివాసరావు ఉద్యోగ సంఘ నేతలు పాల్గొన్నారు.

భీమ్ భారత్ నేతలు నివాళి : దళిత బహుజన ఉద్యమం నిర్మాణంలో అలుపెరుగని ప్రయాణం చేసిన మహనీయుడు బొజ్జా తారకం అని భీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ల ప్రకాష్ పేర్కొన్నారు. మంగళవారం అరండల్‌పేటలోని సంఘ కార్యాలయంలో బొజ్జా తారకం జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్‌పిఐ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విప్పర్ల ముత్తయ్య, బీమ్ సేన సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపు నీలాంబరం, దళిత ప్రొఫెషనల్ ఫోరం నాయకులు కనకవల్లి వినయ్, బెజ్జం సాయి, బి.స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కొరివి వినయ్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న డి.విమల

విద్యుత్ ఛార్జీలపై నేటి ధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-సత్తెనపల్లి

పెంచిన విద్యుత్తు అదనపు చార్జీ వెంటనే రద్దు కోసం తహాశీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం నిర్వహించే ధర్నాలో విద్యుత్ వినియోగదారులంతా పాల్గొనాలని సిపిఎం పట్టణ కార్యదర్శి డి.విమల కోరారు. ఈ మేరకు స్థానిక కొత్తపేటలో సమావేశం ఎ.వీరబ్రహ్మం అధ్యక్షతన నిర్వహించారు. విమల మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కై భారాలేస్తున్నారని, వీటిని తిప్పికొట్టకుంటే ఇంకా పెంచుతారని చెప్పారు. ఇందులో భాగంగా సిపిఎం నిర్వహించే పోరాటాల్లో కలిసి రావాలని పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం 10 గంటలకు అన్ని రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక తహాశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా ఉంటుందని చెప్పారు. సమావేశంలో ఎం.రాజ్యలక్ష్మి, ఎం.సైదమ్మ, లక్ష్మీకాంతం, విమలకుమారి, పి.శ్రీనివాసరావు, వై.వెంకటరావు పాల్గొన్నారు.

'టిడిపి నాయకునిపై కేసు పెట్టకుంటే ఆత్మహత్య'

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

సోషల్ మీడియాలో తనపై వ్యక్తిగత కక్ష్యతో దుష్ప్రచారాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని మాచవరం వైసిపి నాయుకులు శివకృష్ణ కోరారు. ఈ మేరకు మంగళవారం విలేకర్లతో మాట్లాడారు. సోషల్ మీడియాలో టిడిపి రాష్ట్ర యువజన నాయకులు దియ్యా రామకృష్ణ ప్రసాద్ తన సోషల్ మీడియా అకౌంట్‌లో యువతిపై అత్యాచారం చేశానని, పోలీసులు తనని అరెస్ట్ చేశారని అసత్య ప్రచారం చేస్తున్నారని, అతనిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని కోరారు. ఇటీవల ప్రేమ వివాహం చేసుకున్న వారి పెద్దల మధ్య వివాదం జరిగితే తాను ఇరు పక్షాలతో మాట్లాడి సర్ది చెప్పానని, దీనిపై రామకృష్ణ అసత్య ప్రచారం చేస్తూన్నారని పేర్కొన్నారు. పోలీసులు వెంటనే చర్యలు తీసుకోకపోతే ఆత్యహత్యకు పూనుకుంటానని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పి.ఆనంద్‌బాబు, మార్కెట్‌యార్డు డైరెక్టర్ సిహెచ్.స్వామి, నాయకులు ఎం.సుధీర్, జి.పవన్‌రెడ్డి, డి.యోహాన్, అప్పారావు, నరసింహారావు, రత్నబాబు పాల్గొన్నారు.



మొక్కలు నాటిన న్యాయమూర్తులు

ప్రజాశక్తి - దాచేపల్లి

మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా గురజాల కోర్టు ఆవరణలోని అదనపు జిల్లా న్యాయమూర్తి జి.వెంకటేశ్వర్లు, సీనియర్ సివిల్ జడ్జి వి.శేషాద్రి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి డి.షర్మిల మగళవారం మొక్కలు నాటారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ షేక్ జానీబాషా, వైస్ ప్రెసిడెంట్ బట్టు సుందర్, జనరల్ సెక్రెటరీ కె.శ్రీనివాసరావు, ట్రెజరర్ ప్రభుదాస్, జె.చెన్నకేశవరావు, ఎం.శ్రీనివాసరావు, చిన్న కోటేశ్వరరావు పాల్గొన్నారు.

రిటైరైన అంగన్వాడీకి సన్మానం

ప్రజాశక్తి - వినుకొండ : వినుకొండ ఐసిడిఎస్ ప్రాజెక్టు 'ఎ' సెక్టార్ పరిధిలోని మాచర్ల శారమ్మ అంగన్వాడీ టీచర్‌గా రిటైరైన సందర్భంగా సిడిపిఒ ఎం.అనురాధ, సూపర్‌వైజర్ డి.మరియ కుమారి, సహోద్యోగులు మంగళవారం సన్మానించారు. కార్యక్రమంలో ఎస్‌కె మున్ని, పద్మ, ప్రసన్నకుమారి, షహనాజ్, మరియమ్మ, షకీలా పాల్గొన్నారు.

చిరుధాన్యాల సాగుకు ప్రోత్సాహకాలు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

కంది, రాగుల పంటలతో అధిక దిగుబడి సాధ్యమని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్ అన్నారు. మండలంలోని పందిటివారిపాలెంలో మంగళవారం నిర్వహించిన కంది, రాగి పంట విస్తీర్ణంపై అవగాహనలో జెసి ముఖ్యఅతిథిగా మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం 2023ను జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించిందని, రాగి, కొర్ర, వరిగ, సజ్జ, జొన్న మొదలైన పంటలను అధిక విస్తరణలో సాగు చేయాలని కోరారు. కంది, రాగి విత్తన సంచులను సబ్సిడీపై రైతులకు అందజేశారు. జిల్లాలో ఈ సంవత్సరం లక్ష మెట్రిక్ టన్నులు కంది విత్తనాలను రైతు భరోసా కేంద్రం ద్వారా ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు లక్ష్యంగా నిర్దేశించినట్లు తెలిపారు. పందిటివారిపాలెం గ్రామాన్ని దత్తత తీసుకొని క్షేత్రస్థాయిలో వ్యవసాయ కార్యక్రమాలన్నీ పరిశీలిస్తామన్నారు. జిల్లావ్యాప్తంగా ఈ సంవత్సరం 70 ఎకరాల్లో రాగులు, 375 ఎకరాల్లో జొన్న, 300 ఎకరాల్లో సజ్జలు, 375 ఎకరాల్ల వరిగ, 150 ఎకరాల్లో కొర్రలు, 62,500 ఎకరాల్లో కంది సాగును లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. కంది ఎల్ఆర్ జి52 విత్తనాలను నూరుశాతం రాయితీపై ఆర్‌బికెల ద్వారా పంపిణీ చేస్తామని తెలిపారు. జులై ఒకటో తేదీ నుండి పంపిణీ ప్రారంభమవుతుందన్నారు. రైతులంతా తమ పంటలను ఈ-క్రాప్‌లో నమోదు చేసుకోవాని సూచించారు. శాస్త్రవేత్త వరప్రసాద్ మాట్లాడుతూ కందిలో పూతరాలిపోకుండా పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారు. జిల్లా ట్రైనింగ్ కో-ఆర్డినేటర్ శివకుమారి మాట్లాడుతూ రైజోబియం కల్చర్‌తో విత్తన శుద్ధి ప్రయోజనాలు, కందిలో ఆకుచుట్ట పురుగు, పూతదశలో ఆశించి పురుగులు నివారణ చర్యలు వివరించారు. సర్పంచ్ టి.చినాంజనేయులురెడ్డి, సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీకృష్ణదేవరాయలు, ఏవో శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జెసి శ్యామ్‌ప్రసాద్

రీసర్వేపై పరిశీలన

పిడుగురాళ్ల తహాశీల్దార్ కార్యాలయాన్ని జెసి సందర్శించారు. రీసర్వేను పరిశీలించి వేగవంతానికి ఆదేశించారు. జులై 15 నాటికి క్రింది స్థాయిలో పనులు పూర్తిచేసి జులై 31 నాటికి డ్రాఫ్ట్ ల్యాండ్ రికార్డు నమోదు చేయాలన్నారు. రీసర్వే చేసే క్రమంలో భూ యజమానులకు అందరికీ వ్యక్తిగతంగా సర్వే నోటీసులు ఇవ్వాలని, గత ఎఫ్ఎంబిలో నమోదైన కొలతల మేరకు నిర్ధారించి కొత్త రికార్డులు నమోదు చేయాలని నిర్దేశించారు. ప్రస్తుతం జిల్లాలో రెండో దశలో 80 గ్రామాలను రీసర్వే నిర్వహిస్తుండగా మొత్తం విస్తీర్ణం 3,25,430 ఎకరాలలో 2,55,000 ఎకరాలు పూర్తి చేశామని, 70,000 ఎకరాలు రీసర్వే చేయాల్సి ఉందని తెలిపారు. రోజుకు 3,500 ఎకరాలు చొప్పున జూలై 15 నాటికి పూర్తి చేయాలన్నారు. రికార్డులు మొత్తం ఆగస్టు 31కు పూర్తిచేయాలన్నారు. ఇదిలా ఉండగా రీసర్వేపై సత్తెనపల్లిలో ఆర్‌డిఒ కార్యాలయంలో తహసిల్దార్లతో జేసీ సమీక్షించారు. ఆర్డీవో బిఎల్ఎన్ రాజకుమారి, సత్తెనపల్లి, అమరావతి, పెదకూరపాడు, అచ్చంపేట తహాశీల్దార్లు, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

వినుకొండలో పనులన్నీ అనధికారికమే

ప్రజాశక్తి - వినుకొండ

వినుకొండ పురపాలక సంఘం పరిధిలో జరిగేవన్ని అనధికారికమేనని, తమకు గది ఏర్పాటుకు మాత్రం నిబంధనలా? అని 8వ వార్డు కౌన్సిలర్ పాపసాని బ్రహ్మయ్య అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ కౌన్సిల్ హాల్లో జరిగిన సాధారణ సమావేశంలో అజెండాలోని 32 అంశాలను కౌన్సిల్ తీర్మానం చేశారు. అనంతరం కౌన్సిలర్ బ్రహ్మయ్య మాట్లాడుతూ వివిధ పనులు నిమిత్తం మునిసిపల్ కార్యాలయానికి వచ్చిన వార్డు కౌన్సిలర్లు వేచి ఉండటానికి గది లేదని, దాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. కార్యాలయానికి వచ్చిన కౌన్సిలర్లు చెట్ల కింద, వాటర్ ట్యాంకులు కింద, గార్డెన్లో ఉండాలా? అని ప్రశ్నించారు. అయితే అధికారికంగా గది ఏమీ ఉండదని కమిషనర్ బదులిచ్చారు. వీలున్నంత వరకు ఆ ఏర్పాటు చేస్తామన్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీ గ్రౌండ్లో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని, తమ వార్డు పట్ల వివక్షత ఇవ్వకుండా అభివృద్ధి పనులు చేపట్టాలని 7వ వార్డ్ కౌన్సిలర్ కోరారు.



ఐదవ వార్డులో వీధిలైట్లు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని కౌన్సిలర్ అంజలీదేవి చెప్పారు. 21వ వార్డు కౌన్సిలర్ బాష మాట్లాడుతూ పారిశుధ్య మెరుగు చర్యలు చేపట్టాలన్నారు. సభ్యులు ప్రస్తావించిన సమస్యలను పరిష్కరిస్తామని చైర్మన్ డాక్టర్ దస్తగిరి హామీనిచ్చారు. అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన కమిషనర్ వెంకయ్యను కౌన్సిల్ సభ్యులు ఘనంగా సన్మానించారు.

జీవన నైపుణ్యాలతోనే బాలికల వికాసం

ప్రజాశక్తి - అమరావతి

జీవన నైపుణ్యాలపై మండల కేంద్రమైన అమరావతిలోని గుడ్‌షెఫర్డ్ సిస్టర్స్ ఆధ్వర్యంలో సెయింట్ అగస్టీన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, ఏపీ గురుకుల పాఠశాలలో మంగళవారం అవగాహన కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన బచ్పన్ బచావో ఆందోళన్ స్టేట్ కో-ఆర్డినేటర్ తిరుపతిరావు మాట్లాడుతూ బాలికలందరూ సంతోషంగా, ధైర్యంగా ఉండాలంటే జీవన నైపుణ్యాలు చాలా అవసరమన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ బాలికల కోసం పది జీవన నైపుణ్యాలను రూపొందించిందనానరు. నిర్ణయాలు తీసుకోవడం, సమస్యను పరిష్కరించడం, సృజనాత్మకత, క్లిష్ట సమయాల్లో ఆలోచన, లక్ష్యం కలిగి ఉండడం, సత్సంబంధాలు నెరపడం, సహానుభూతి, ఒత్తిడిని అధిగమించడం, భావోదేవగాలను నియంత్రించుకోవడం, వ్యక్తిగతంగా పరిణితి సాధించడం వంటివి అలావాటు చేసుకోవాలని వివరించారు. గుడ్ షెఫర్డ్ సంస్థ డైరెక్టర్ సుపీరియర్ సిస్టర్. విన్నర్ సి మాట్లాడుతూ ఆడపిల్లలు ధైర్యంగా



ఉండాలి,మంచి స్థితిలో ఉండాలి అంటే చదువుతోపాటు నైపుణ్యాలు చాలా అవసరమన్నారు. కార్యక్రమంలో లక్ష్మణ్, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఇందిరా ప్రియదర్శిని, అగస్టీన్ స్కూల్ ప్రిన్సిపల్ సిస్టర్ ఝాన్సీ, గుడ్ షెఫర్డ్ సిబ్బంది బాబురావు, లలిత, కవిత, బి బాబు, పవన్ పాల్గొన్నారు.

ఒక్కరే ఎక్కువ మంది ఓటర్లను చేరిస్తే విచారణ

- సిబ్బంది, అధికారులతో పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ సమీక్ష
- మొత్తం ప్రక్రియపై శుక్రవారానికి సమగ్రంగా నివేదించాలని ఆదేశం

ప్రజాశక్తి - పల్నాడుజిల్లా కరస్పాండెంట్

ఓటర్ల నమోదును వేగవంతం చేయాలని అధికారులు, సిబ్బందిని పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఆదేశించారు. నియోజవకర్గ స్థాయి నుండి బూత్‌స్థాయి అధికారులు, సిబ్బందితో కలెక్టర్ మంగళవారం వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఓటర్ల నమోదుతోపాటు ఆధార్ అనుసంధానం, వందేళ్లు వయసు దాటిన ఓటర్ల వివరాలు, ట్రాన్స్ జెండర్స్, చనిపోయిన వారి వివరాలను సేకరించి తొలగింపుకు తదితర అంశాలను అడిగారు. ఎవరైనా ఒకే వ్యక్తి ఎక్కువ మంది ఓటర్ల నమోదు చేస్తుంటే దానిపై విచారణ చేయాలని, వివరాలను సేకరించి అవసరమైతే చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఇంటి నంబర్లు లేనివారి వివరాలు సేకరించడం, ఒకే ఇంట్లో 10 మందికి పైగా ఓటర్లుంటే వెంటనే విచారణ నిర్వహించి నివేదిక ఇవ్వడం చేయాలని చెప్పారు. ఓటరు వివరాల నమోదులో తప్పులు లేకుండా చూడాలని, కళాశాలల ద్వారా యువ ఓటర్ల నమోదు ప్రక్రియ చేపట్టాలని సూచించారు.



మాట్లాడుతున్న కలెక్టర్ శివశంకర్

ఇళ్లులేక రహదారుల వెంట ఉంటున్న వారు, బస్‌షెల్టర్స్ వద్ద ఉంటున్న వారి వివరాలను సేకరించి విచారణ జరిపి నివేదిక ఇవ్వాలన్నారు. వివరాలన్నీ శుక్రవారం లోగా తమకు నివేదించాలని ఆదేశించారు. సమావేశంలో పులిచింతల ప్రాజెక్టు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీరామచంద్రమూర్తి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వేగంగా పిఎసిఎస్‌ల కంప్యూటరీకరణ

వ్యవసాయ సహకార పరపతి సంఘాల (పిఎసిఎస్) కంప్యూటరీకరణను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. దీనిపై నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్షలో మాట్లాడుతూ జిల్లాలో 59 పిఎసిఎస్‌లు, ధూళిపాళ్ల రైతుల సేవా సంఘం కలిపి మొత్తం 60 సంఘాల్లో కంప్యూటరీకణ చేపట్టాల్సి ఉందన్నారు. ముందుగా రుణ వితరణ సంస్థల కంప్యూటరీకరణకు తప్పనిసరిగా కావాల్సిన మానిటర్లు, ఇంటర్నెట్ సౌకర్యం, పాస్ బుక్ ప్రింటర్లు సత్వరమే ఏర్పాటు చేయాలన్నారు. రెండవ విడతలో పూర్తి స్థాయి కంప్యూటరీకరణ సామాగ్రి కొనుగోలు చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి నాగశ్రీనివాస్, డిసిసిబి సిఇఒ కృష్ణవేణి, పిఎసిఎస్ అభివృద్ధి అధికారి నాగేశ్వరరావు, ఈపూరు, శావల్యాపురం, నరుకుళ్లపాడు పిఎసిఎస్‌ల సిఇఒలు కోటేశ్వరరావు, నాగప్రసాద్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - తెనాలి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న డాక్టర్ వైయస్సార్ ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారిణి డాక్టర్ వి. ప్రియాంక అన్నారు . ఫ్యామిలీ డాక్టర్ విధానంలో భాగంగా మంగళవారం అన్నవరం, హనుమాన్ పాలెం గ్రామం అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు, గర్భిణీలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ చిన్నారులు, గర్భిణీలు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని, వచ్చే నెల తొమ్మిదిన జరగబోవు ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన కార్యక్రమానికి గర్భిణీలు హాజరై వైద్య పరీక్ష చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ జి. శ్రీనివాసరావు, యం.యల్.హెచ్ పి. షేక్ జానీ బేగం, సచివాలయ ఆరోగ్య కార్యదర్శి ఆదిలక్ష్మి, అంగన్వాడి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రూ.560 కోట్లతో అభివృద్ధి పనులు : మేయర్ కావటి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



గుంటూరునగర పాలక సంస్థ ద్వారా గత నాలుగేళ్లలో రూ.560 కోట్లతో అభివృద్ధి పనులు చేసినట్టు మేయర్ కావటి మనోహర్ నాయుడు తెలిపారు. మంగళ వారం ఆయన తన కార్యాలయంలో మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ టిడిపి హయంలో రూ.100 కోట్ల అభివృద్ధి కూడా జరగలేదన్నారు. నాలుగు సంవత్సరాల పాలనలో గుంటూరులో చాలా వేగంగా అభివృద్ధి చేశామన్నారు. తూర్పు నియోజకవర్గం పరిధిలో రూ.217 కోట్లు, పశ్చిమ నియోజకవర్గం పరిధిలో రూ. 240 కోట్లు, పత్తిపాడు నియోజకవర్గం పరిధిలో విలీన గ్రామాల్లో రూ.122 కోట్ల అభివృద్ధి జరిగిందన్నారు. నగరంలో 2019 ముందు జరిగిన అభివృద్దే తప్ప ఇప్పుడు అభివృద్ధి జరగలేదనడం సత్యదూరం అన్నారు. టిడిపి హయంలో ఎన్ని కోట్లతో అభివృద్ధి జరిగిందో కూడా తమ వద్ద వివరాలు ఉన్నా యన్నారు. గాంధీ పార్కులో అభివృద్ధి పనులు పూర్తి అయ్యా యని, త్వరలో ప్రారంభిస్తామన్నారు. మానస సరోవరం నగరానికి దూరంగా ఉన్నందున ముందుగా గాంధీ పార్కు అభివృద్ధి చేశామని, తర్వాత మానస సరోవరం అభివృద్ధి చేస్తామన్నారు. మున్సిపల్ కార్పోరేషన్ లో ఎలాంటి అవినీతికి తావు ఉండదన్నారు. గ్రౌండ్ లెవల్‌లో అధికారులు పూర్తి స్థాయిలో పరిశీలన చేసిన తరువాతే వారికి బిల్లులు ఇవ్వడం జరుగుతుందన్నారు. తూర్పు నియోజకవర్గంలో అభివృద్ధి లేదని ఎమ్మెల్యే ముస్తాఫా చేసిన ఆరోపణలను ఆయన త్రోసి పుచ్చారు. వైసిపినాయకుల మధ్య విబేధాలు లేవని అందరం కలిసి పని చేస్తున్నామన్నారు. గత 10 సంవత్సరాలలో నగరంలో ఎటువంటి రోడ్డు విస్తరణ పనులు నిర్వహించలేదని, ప్రస్తుతం పలకలూరు రోడ్డు, నందివెలుగు రోడ్డు, కుగ్లర్ హాస్పిటల్ రోడ్డు, రామనామక్షేత్రం రోడ్ల విస్తరణ పూర్తయిందని, ఏ.టి అగ్రహారం, శ్రీనగర్ రోడ్డు, సంజీవయ్య నగర్ నుండి రెడ్డి పాలెం రోడ్డు, శరదాకాలని రోడ్డు జరుగుతున్నాయని,ప్రాధాన్యతాక్రమంలో మిగిలిన రోడ్లు కూడా విస్తరణ చేస్తామన్నారు. 2014-19 మధ్య రాజధాని జిల్లా కేంద్రంగా టిడిపి హయంలో కనీస అభివృద్ధి జరగలేదన్నారు. ఈ అంశంపై చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులను స్థానిక శాసన సభ్యులు, కార్పోరేటర్ల సూచనలు, సలహాతోనే చేపట్టడం జరుగుతుందన్నారు.

సమస్యలపై యువత ఆలోచించాలి

ఎఐవైఎఫ్ సాంస్కృతిక సమ్మేళనంలో ఎంపి సంతోష్‌కుమార్

ప్రజాశక్తి-గుంటూరు



మాట్లాడుతున్న ఎంపి సంతోష్‌కుమార్

దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై యువత ఆలోచించాలని, రాజ్యాంగ వ్యతిరేక, మతోన్మాద, విచ్ఛిన్నకర శక్తుల ఆట కట్టించేందుకు యువత సిద్ధం కావాలని వక్తలు పిలుపునిచ్చారు. అఖిల భారత యువజన సమాఖ్య రాష్ట్ర స్థాయి యువజన విద్యా, వైజ్ఞానిక సాంస్కృతిక సమ్మేళనం మంగళవారం స్థానిక వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ప్రారంభమైంది. ఈ వేడుకల్లో కేరళకు చెందిన రాజ్యసభ సభ్యులు పి.సంతోష్‌కుమార్ పాల్గొని ప్రారంభ ఉపన్యాసం చేశారు. దేశంలో అత్యంత అవినీతి ఉన్న రాష్ట్ర ప్రభుత్వంగా ఏపిలో వైసిపి ఉందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్కొక్క నియోజక వర్గానికి రూ.25 కోట్లు ఖర్చు చేస్తున్నారని, ఎందుకు అంత ఖర్చు చేస్తున్నారో యువత ఆలోచన చేయాలన్నారు. ప్రజా సమస్యలపై పోరాటాలు చేసే వామపక్ష పార్టీలకు చట్ట సభల్లో ఎందుకు తగిన ప్రాతినిధ్యం ఉండట్లేదో పరిశోధించాలని కోరారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనని ఆర్‌ఎస్‌ఎస్ బిజెపి నేడు దేశాన్ని ఏలుతుందని విమర్శించారు. కేంద్ర మంత్రి గిరిరాజ్‌సింగ్ గాడ్సేను దేవుడుగా అభివర్ణించటాన్ని తప్పుబట్టారు. మణిపూర్‌లో విధ్వంసం జరుగుతుంటే ప్రధాని మోదీ యోగా చేస్తున్నారని ఎద్దేవా చేశారు. టెర్రరిస్టు ఘటనపై మోదీ స్పందించాలని డిమాండ్ చేశారు. ఎఐవైఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్.తిరుమలై మాట్లాడుతూ కార్పొరేట్, మతోన్మాద శక్తుల పరిపాలన ఆందోళన కలిగిస్తుందన్నారు. మన హక్కుల కోసం, ప్రజల భవిష్యత్ కోసం యుద్ధం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలు ఏమి ఆశిస్తున్నారో వాటిని సాధించటానికి మనం పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎఐవైఎఫ్ మాజీ జాతీయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ తదితరులు ప్రసంగించారు. అనంతరం యువత ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెనిన్‌బాబు, అధ్యక్షులు పి.రాజేంద్రబాబు పాల్గొన్నారు.

పోలవరం పాదయాత్రకు సంఘీభావం

ప్రజాశక్తి-తాడేపల్లి

సిపిఎం రాజధాని డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో రాజధానిలోని పెనుమాక గ్రామంలో పోలవరం నిర్వాసిత బాధితుల కోసం పాదయాత్రకు మంగళవారం సంఘీభావ నిధి వసూలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.రవి మాట్లాడుతూ రాష్ట్రానికి జీవనాడిగా ఉన్న పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వస్వం త్యాగం చేసిన నిర్వాసితులకు భూసేకరణ చట్టం ప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే పునరావాసం, పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. పునరావాసం కోసం కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వండంలేదని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం సరికాదన్నారు. ప్రతిపక్షాలను ఢిల్లీ తీసుకెళ్లి ప్రధాని వద్ద పోలవరానికి నిధులు సాధించాలని చెప్పారు. కార్యక్రమంలో రాజధాని డివిజన్ నాయకలు ఇ.వెంకటేశ్వరరావు, ఎస్‌కె పీరూసాహెబ్, బి.లక్ష్మీనారాయణ, ఆర్.సాంబయ్య, కె.రామ్మోహన్ెండ్డి, ఎ.వెంకటేశ్వర రావు, యు.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

తాడేపల్లిలో : సిపిఎం తాడేపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సుందరయ్యనగర్‌లో నిధి వసూళ్లు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు, కొట్టె కరుణాకరరావు, సోలా ముత్యాలరావు, ఉషారాణి, డి.రామారావు, ఎస్‌కె బాష, ఎస్‌కె వలి, కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ : కాజా గ్రామ సీపీఎం శాఖల ఆధ్వర్యంలో విరాళాల సేకరణ నిర్వహించారు. గ్రామ ప్రజల నుండి సుమారు రూ.4వేల ను సేకరిం చారు. పోలవరం నిర్వాసితులు కు తమ మద్దతును తెలి యజేస్తూ ప్రజలు నుండి విశేష స్పందన లభించిందని తెలి పారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు బి. కోటేశ్వరి, పి. అప్పారావు, కె.సంగీత రావు, ఎం.శివయ్య, జి. గోపాల రెడ్డి, టి. ప్రసాద రెడ్డి, ఎస్. సుమ, ఎ. విజయలక్ష్మి, ఎస్. రామిరెడ్డి పాల్గొన్నారు.

ఇంటింటి సర్వేలో కుష్టు వ్యాధి కేసు నిర్ధారణ

ప్రజాశక్తి- తెనాలి :లెప్రసీ కేసులకు సంబంధించి ఇంటింటి సర్వేలో ఓ కుష్టు వ్యాధి కేసు నిర్ధారణ జరిగినట్లు వైద్యాధికారి డాక్టర్ సిహెచ్ లక్ష్మి సుధ చెప్పారు. మున్నంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఆరోగ్య సిబ్బంది లెప్రసికి సంబంధించి ఇంటింటి సర్వే నిర్వహించారు. సర్వేలో ఓ అనుమానిత కేసును వైద్యాధికారి వద్దకు పంపించారు. వైద్య పరీక్షలు నిర్వహించగా లెప్రసీ వ్యాధి నిర్ధారణ జరిగిందని డాక్టర్ లక్ష్మి సుధ తెలిపారు. కార్యక్రమంలో లెప్రసీ డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ జంగం శ్యామ్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ డి స్వరూప రాణి, లెప్రసీ నోడల్ ఆఫీసర్ వి బుజ్జిబాబు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి బీమా అందజేత

ప్రజాశక్తి - తాడికొండ : మండలంలోని పాములపాడులో 25వ తేదీన, బుస్సాపరపు శివకోటేశ్వరవు గుండెపోటుతో మృతిచెందాడు. మృతుని కుటుంబానికి వైఎస్ఆర్ బీమా పథకం ద్వారా తక్షణ సహాయం కింద రూ.10,000 మంగళవారం ఎంపీడీఓ అతోట దీప్తి, ఈ ఓ పి ఆర్ డి వెంక టేశ్వర్లు, గ్రామ సర్పంచ్ బిక్కి శివరామకృష్ణ అంద జేశారు.

నేటి నుండి కలెక్టరేట్ వద్ద నిరసన దీక్ష

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్

గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించి 50గ్రామాల తాగునీరు, 50 వేల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలని కోరుతూ నిరవధిక దీక్షలు చేపట్టినట్లు నల్లమడ రైతు సంఘ అధ్యక్షులు డాక్టర్ వల్ల రాజమోహన్ రావు పేర్కొన్నారు. బుధవారం గుంటూరు కలెక్టరేట్ వద్ద ఉదయం 10గంటలనుండి దీక్షలు ప్రారంభిస్తామని తెలిపారు. రైతులు అధిక సంఖ్యలో పాల్గొని దీక్ష శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు.

రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరుకు అవార్డులు

ప్రజాశక్తి-గుంటూరు :రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు సెంటెనియల్ ఈ ఏడాది నిర్వహించిన సేవా కార్యక్ర మాల కుగాను అదుర్స్ అవార్డ్స్ కార్యక్రమాన్ని మంగళ వారం స్థానిక జెకెసి కాలేజిలో రోడ్డులోని వికాస్ ఇన్ రెస్టారెండ్‌లో నిర్వహించారు. క్లబ్ డీజీ తాళ్ల రాజశేఖర్‌రెడ్డి నేతృత్వంలో ఈ అవార్డుల ప్రదానోత్సం జరిగింది. రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు సెంటెనియల్ ఈ ఏడాది 55 మంది సభ్యులతో ప్రారంభించి, ఇటీవల 23 మంది సభ్యులతో కూడిన రోటరాక్ట్ క్లబ్‌తో మెరుపరి చినట్లు క్లబ్ అధ్యక్షులు కందిమళ్ల స్వప్న తెలియ జేశారు. తాము నిర్వహించిన సేవా కార్యక్రమాలకు 15 అవార్డు లు రావటం గర్వకారణ మన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి సిహెచ్.ఏడు కొండలు, కోశాధికారి యం.వీరయ్య పాల్గొన్నారు.

మురుగు కాల్వ పూడికతీత పనులను పరిశీలించిన ఎమ్మెల్యే ఆర్కే

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఎంటిఎంసి పరిధిలోని వడ్డేశ్వరం గ్రామంలో మంగళవారం ఉదయం మంగళగిరి శాసనసభ్యులు ఆళ్ల రామకృష్ణారెడ్డి మున్సిపల్ అధికారులతో కలిసి గ్రామంలోని మురుగు కాలవ పూడికతీత పనులను ఆయన పరిశీలించారు. సోమవారం గ్రామంలోని జడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు సైకిల్ పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఆర్కేని స్థానికులు కలిసి మురుగు సమస్యను పరిష్కరించాలని కోరిన వెంటనే 15 రోజులలో సమస్య పరిష్కరిస్తానని చెప్పి,అధికారులకు మురుగు సమస్య పరిష్కరించాలని ఆయన ఆదేశాలు ఇచ్చారు. మంగళవారం మున్సిపల్, గ్రామ సచివాలయ అధికారులతో కలిసి పనులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వడ్డేశ్వరం గ్రామ సచివాలయ కార్యదర్శి ఎం ఎల్ వి ప్రసాద్, వైఎస్ఆర్సిపి గ్రామ నాయకులు కత్తిక రాఘవరావు, గొడవర్తి శ్రీనివాసరావు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

8వ రోజుకు దీక్షలు

ప్రజాశక్తి- మేడికొండూరు

మండలంలోని పేరేచర్ల నికో ఆగ్రో ఆయిల్ కంపెనీ వర్కర్స్ సమస్యల పరిష్కారం కోసం ఏ సమయంలోనైనా సమ్మెలోకి వెళ్తామని యూనియన్ సిఐటియు మండల కార్యదర్శి ఎస్ ఏం భాషా స్పష్టం చేశారు. మంగళవారం ఉదయం 6 గంటలకు కంపెనీ వద్ద సమ్మె డిమాండ్ల పరిష్కారం చేయాలని కోరుతూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాజమాన్యం మొండి వైఖరి వీడి కార్మికులతో చర్చలు జరపాలన్నారు. సమ్మె నోటీసు ఇచ్చిన తర్వాత యాజమాన్య కక్ష్య చర్యలు సాధింపుగా ఉన్నాయన్నారు. ఇంక్రిమెంట్ లు పెంచాలని ,కనీస సౌకర్యాలైన మంచినీరు మరుగుదొడ్లు క్యాంటీన్ వంటి సౌకర్యాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ ముఠామేస్త్రి జాన్ పీరా ఎన్ గోపికష్ణ, షేక్ మీరా సాహెబ్. కె.భూపతి, బి.ఉమామహేశ్వరరావు, చిటికాల వెంకటేశ్వర్లు,అయ్యప్ప, సయ్యద్ రహమతుల్లా, పివి శ్రీనివాసరావు, కె.సాంబశివరావు, వి. సాంబశివరావు, ఆర్.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత దంత వైద్యశిబిరం

ప్రజాశక్తి-తెనాలి:

స్థానిక ముస్లిమస్తాన్ మున్సిపల్ ఎలిమెంటరీ పాఠశాల్లో మంగళవారం ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ తెనాలి స్నేహ సహకారంతో నిర్వహించిన శిబిరంలో ప్రముఖ దంత వైధ్యులు డాక్టర్ కడియాల పల్లవి విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు, పేస్టులు పంపిణీ చేశారు. డాక్టర్ పల్లవి మాట్లాడుతూ దంతాలు శుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతిరోజు రెండు పూటలా బ్రష్ చేసుకోవాలని, చల్లటి పానీయాలు సేవించరాదని విద్యార్థులకు చెప్పారు. ఈ సందర్భంగా క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు కాకరపర్తి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ క్లబ్ తరఫున అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, దానిలో భాగంగానే తన పుట్టిన రోజు సందర్భంగా వైద్య శిబిరం నిర్వహించినట్లు చెప్పారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు ఎస్.రామ్‌ప్రసాద్, డాక్టర్ కొత్తపల్లి రాజ్‌కుమార్, ఎన్.కృష్ణమోహనరావు, జె.శ్రీనివాస రావు, పి.వెంకటేశ్వరరావు, శ్రీకుమార్ పాల్గొన్నారు.

తాడేపల్లి రోటరీ క్లబ్ సేవలు అమోఘం

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జరుగుతున్న సేవలు ఆమోఘంగా ఉన్నాయని స్థానిన ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి అభినందించారు. మంగళవారం తాడేపల్లి జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో 95 మంది బాలబాలికలకు తాడేపల్లి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా సైకిళ్లుపంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాజిక స్పృ హ కలిగిన స్వచ్ఛంద సంస్థల సేవలు సమాజానికి ఎంతో అవసరమన్నారు. గత రెండు రోజులుగా తాడేపల్లి ప్రాంతంలో 200 మందికి సైకిళ్లు అందించడం మంచి పరిణామమన్నారు. విద్యార్థులు పట్టుదలగా చదివి పైకి రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రతినిధులు మున్నంగి వివేకానంద రెడ్డి, కాట్రగడ్డ శివనారాయణ, ప్రధానోపాధ్యాయులు ఉయ్యూరు కాకిరెడ్డి, ఎస్‌కె అన్వర్‌బాష, పట్టణ వైసిపి అధ్యక్షులు బి.వేణుగోపాలసోమిరెడ్డిపాల్గొన్నారు.

ప్రతి లబ్ధిదారునికీ సురక్ష : తహశీల్దార్

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

వాలంటీర్ల నుండి ఉన్నతాధికారుల వరకు సమన్వయంతో పనిచేసి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తాడేపల్లి తహశీల్దార్ నాగిరెడ్డి అన్నారు. మంగళవారం ఎంటిఎంసీ పరిధిలోని పరిధిలోని కొలనుకొండ సచివాలయంలో క్షేత్రస్థాయిలో వాలంటీర్లతోను, సచివాలయంలో పనిచేసే వివిధ శాఖల సిబ్బందితో ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జగనన్నకు చెబుదాంలో వచ్చిన ప్రతి అర్జీని పెండింగ్ లేకుండా జగనన్న సురక్షలో పరిష్కారం చూపించాలని నాగిరెడ్డి స్పష్టం చేశారు. వాలంటీర్లు ప్రతి ఇంటిని సందర్శించి సమస్యలు పరిష్కారం చూపించాలని ఆదేశించారు. ప్రతి సచివాలయం పరిధిలో క్షేత్రస్థాయిలో పర్యటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ. ప్రశాంతి, కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు, వైఎస్సార్సీపీ కొలనుకొండ పార్టీ కన్వీనర్ నూతక్కి శ్రీనివాసరావు, సచివాలయం సెక్రటరి ఎమ్.ఎల్.వి. ప్రసాద్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

పొన్నెకల్లు జెడ్పీ హైస్కూల్లో ఇంటర్ అడ్మిషన్లు

ప్రజాశక్తి-గుంటూరు

తాడికొండ మండలం, పొన్నెకల్లు జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం తరగతులు బాలికల కోసం ప్రవేశపెట్టినట్లు పాఠశాల హెచ్ఎం ఎస్.కె.జెరీనాబేగం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున పొన్నెకల్లు, పరిసర ప్రాంతాల గ్రామాల్లోని విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ కళాశాలల్లోని అన్ని సౌకర్యాలు పొన్నెకల్లు బాలికల కళాశాలలో ఉన్నాయని చెప్పారు. ఇతర వివరాలకు 9490244861 నంబరులో సంప్రదించాలని సూచించారు.

సిమ్స్ అధ్యాపకునికి డాక్టరేట్



ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక మంగళదాస్ నగర్‌లోని సిమ్స్ కాలేజి ఆఫ్ ఫార్మసీ అధ్యాపకులు కొక్కొలిగడ్డ వినోద్‌కుమార్ ఫార్మసీ రంగంలో 'ఫార్ములేషన్ డెవలప్‌మెంట్ ఆఫ్ పీరియాడెంటల్ డెలివరీ సిస్టమ్స్'పై చేసిన పరిశోధనకు ఆచార్య నాగార్జునా యూనివర్సిటీ డాక్టరేట్ అందచేసింది.ఈ సందర్భంగా వినోద్‌కుమార్‌ను సిమ్స్ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ బి.శివశిరీష, డైరెక్టర్ బి.భరత్‌రెడ్డి, ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.తంగబాలన్ అధ్యాపకులు అభినందించారు.

షెడ్యూల్డ్ తెగల అభివృద్ధికి చర్యలు

పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్

ప్రజాశక్తి - పల్నాడు కరస్పాండెంట్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

జిల్లాలో షెడ్యూల్ తెగల సామాజిక తరగతుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ పేర్కొన్నారు. మంగళవారం నరసరావుపేట కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ విడియో కాన్ఫరెన్స్ హాలులో షెడ్యూల్ ట్రైబల్ సబ్‌ప్లాన్ నిధుల విడుదల, ఖర్చు చేయడం వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ మంగళవారం సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయిస్తున్న బడ్జెట్‌లో ప్రతీ యేటా ట్రైబల్ వెల్ఫేర్ సామాజిక వర్గాల సంక్షేమం కోసం 6.6శాతం నిధులను తప్పని సరిగా ఖర్చు చేయాల్సి ఉందని పేర్కొన్నారు. రాజ్యాంగం ప్రకారం షెడ్యూల్ తెగల సామాజిక వర్గాలకు కేటాయించిన నిధులు వారి అభివృద్ధికి ఖర్చు చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రధానంగా మైక్రో ఇరిగేషన్, ట్రైబల్ వెల్ఫేర్, సెర్రీ కల్చర్, హార్టీ కల్చర్, జగనన్న బడుగు వికాసం (నవోదయం), వ్యవసాయ శాఖ, జిల్లా పరిశ్రమల శాఖ, ఫిషరీస్ విభాగం, పశుసంవర్ధక శాఖ, జిల్లా క్రాంతి పథం (డీ.ఆర్.డీ.ఏ), పట్టణ పేదల నిర్మూలన సంస్థ(మెప్మా), టిడ్కో తదితర శాఖల అధికారులతో సమీక్షలో పలు సూచనలు చేశారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఎస్టీ సామాజిక వర్గాలకు కేటాయించిన నిధులు, ఖర్చు చేసిన నిధులతో పాటు మిగిలిన నిధులను తప్పని సరిగా ఆ సామాజిక వర్గాల అభ్యున్నతికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. 2023-24 ఆర్థిక ఏడాది లో షెడ్యూలు తెగల వారికి ప్రభుత్వం కేటాయించిన నిధులను తప్పని సరిగా ఆయా సామాజిక వర్గాలకు ఖర్చు చేయాలని, ఈ విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహించకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

సాహితీరంగంలో కాళ్లకూరి ప్రస్థానం చెరగనిది

ప్రజాశక్తి-తెనాలి



మాట్లాడుతున్న వాడ్రేవు సుందరరావు

సాహితీ ప్రపంచంలో కాళ్ళకూరి నారాయణరావు చెరగని ముద్ర వేశారని ప్రముఖ కవి, సాహితీవేత్త వాడ్రేవు సుందరరావు అన్నారు. పట్టణానికి చెందిన కళల కాణాచి సంస్థ ఆధ్వర్యంలో ప్రముఖ కవి కాళ్ళకూరి నారాయణరావు వర్ధంతిని స్థానిక కొత్తపేటలోని రామకృష్ణ కవి కళాక్షేత్రంలో మంగళవారం నిర్వహించారు. సంస్థ ప్రధాన కార్యదర్శి చెరుకుమల్లి సింగారావు అధ్యక్షతన జరిగిన సభలో కాళ్ళకూరి నారాయణరావు 'నాటకేతర సాహిత్యం' అంశంపై ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ వాడ్రేవు సుందరరావు మాట్లాడుతూ కాళ్ళకూరి మనోరంజని పత్రికను నిర్వహించారని, నీతి కథలు, చారిత్రక గ్రంథాలు, కవితలు, విమర్శనా గ్రంథాలు రచించారన్నారు. ఆయన రచనా శైలి సాహితీ రంగంలో తనదైన ముద్ర వేసుకుందన్నారు. ప్రముఖ పద్యనాటక దర్శకులు డాక్టర్ నిభానపూడి సుబ్బారాజు మాట్లాడుతూ వరవిక్రయం నాటకంపై కాళ్ళకూరి విశ్లేషణను ప్రస్తావించారు. మగ పిల్లవాడిని విక్రయించటం నరమాంస విక్రయంగా వర్ణించారన్నారు. పిల్లల విక్రయ సంస్కృతిని వందేళ్ళ క్రితమే వరవిక్రయం నాటకం ద్వారా కాళ్ళకూరి ప్రజలకు తెలియజేశారన్నారు. సాహితీవేత్త జోస్యుల కృష్ణబాబు కాళ్ళకూరి రంచించిన మధుసేన నాటకాన్ని విశ్లేషించారు. ఆయన రచనల్లో ఆరు నాటకాల్లో వాడవాడలా ప్రదర్శించబడిన చింతామణి అత్యంత ప్రజాదరణ పొందిందని, అలాగే వరవిక్రయం కూడా ప్రాచుర్యం పొందిందన్నారు. చింతామణి నాటకాన్ని సాహితీవేత్త పిన్నమనేని మృత్యుంజయరావు విశ్లేషించారు. కళల కాణాచి సంస్థ వ్యవస్థాపకులు బుర్రా సాయిమాధవ్ మాట్లాడుతూ మరో వందేళ్ళకైనా కాళ్ళకూరి సాహిత్యం సజీవంగా ఉంటుందన్నారు. రంగస్థల నటి బుర్రా విజయలక్ష్మి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన సభలో బాలసాహితీవేత్త షేక్ అబ్దుల్ హకీంజాని, అయినాల మల్లేశ్వరరావు, పలువురు సాహితీప్రియులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాయంత్రం కార్యక్రమంలో వరవిక్రయం నాటకాన్ని డాక్టర్ నిభానపూడి సుబ్బరాజు దర్శకత్వంలో మధిరకు చెందిన సుమిత్రా యూత్ అసోసియేషన్ ప్రదర్శించింది.

పర్యవేక్షణ లోపిస్తే కఠిన చర్యలు

గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి



మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో అభివద్ధి పనులు నిర్దేశించిన సమయానికి పూర్తి అయ్యేలా పర్యవేక్షించటంలో అలసత్వం వహించే ఇంజనీరింగ్ అధికారులను ఉపేక్షించేది లేదని శాఖపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ అభివృద్ధి పనుల పురోగతిపై పంచాయితీరాజ్, ఆర్.డబ్ల్యు.ఎస్, హౌసింగ్ ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. పేదలందరికీ ఇళ్ళ పథకం లేఅవుట్‌లో మంజూరు చేసిన అభివృద్ధి పనులు, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణాలు, గడప గడపకూ మన ప్రభుత్వంలో మంజూరు చేసిన పనులు, జల జీవన్ మిషన్‌లో మంజూరు చేసిన పనుల పురోగతిని గ్రామాల వారీగా ఇంజనీరింగ్ అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేదలందరికీ ఇళ్ళ పథకం లే అవుట్‌లలో మంజూరు చేసిన అభివద్ధి పనులు, అప్రోచ్ రహదారి పనులను వేగవంతం చేసి వెంటనే పూర్తి చేయాలన్నారు. లేఅవుట్‌లకు ఆర్చీల నిర్మాణం పనులు నిర్దేశించిన సమయానికి పూర్తి చేయాలన్నారు. గ్రామాల్లో నిర్మిస్తున్న సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ వెల్నెస్ కేంద్రాల పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. ఫినిషింగ్ స్టేజ్‌లో ఉన్న భవనాల పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జల్ జీవన్ మిషన్‌లో గ్రామాల్లో, పేదలందరికీ ఇళ్ళ పథకం లేఅవుట్‌లలో ఇంటింటికీ కుళాయి ఏర్పాటుకు మంజూరు చేసిన పనులు ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలన్నారు.దీర్ఘకాలంగా ఎటువంటి పురోగతిలేని పనులను పర్యవేక్షిస్తున్న ఇంజినీరింగ్ అధికారులను వ్రాతపూర్వకంగా వివరణ తెలుపాలని నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రభుత్వం మంజూరు చేసిన అభివృద్ధి పనులను అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పూర్తి అయ్యేలా ఇంజినీరింగ్ అధికారులు బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు. సమావేశంలో పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ ఎస్ఈ బ్రహ్మయ్య, ఆర్.డబ్ల్యు.ఎస్.ఎస్ఈ సురష్, హౌసింగ్ పీడీ వెణుగోపాల్, సీపీవో శేషశ్రీ తదితరులు పాల్గొన్నారు.

సిఆర్‌డిఎలో ఇళ్ల నిర్మాణాలపై కలెక్టర్ సమీక్ష

ప్రజాశక్తి-గుంటూరు

సిఆర్‌డిఎ పరిధిలోని పేదలందరికీ ఇళ్ళ పథకం లే అవుట్లలో ఇళ్ళ నిర్మాణాలను ప్రారంభించేందుకు అవసరమైన ముందస్తు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్‌రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి. రాజకుమారి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలసి సీఆర్డీఏ పరిధిలోని పేదలందరికీ ఇళ్ళ పథకం లే ఔట్లలోని ఇళ్ల నిర్మాణాలకు చేపట్టవలసిన పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీఆర్డీఏ పరిధిలోని పేదలందరికీ ఇళ్ళ పథకం లే అవుట్లలో ఇళ్ళ నిర్మాణాలకు జూలై 8 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేయనున్నందున అవసరమైన అన్ని ఏర్పాట్లను హౌసింగ్ అధికారులను సమన్వయం చేసుకొని సంబంధిత శాఖల అధికారులు సిద్ధం చేయాలన్నారు. మూడవ ఆప్షన్ క్రింద నిర్మించే గృహాలను కాంట్రాక్టర్లకు మ్యాపింగ్ చేసి, బ్యాంకు అకౌంట్‌లను ప్రారంభించే ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలన్నారు. సర్వే కోడ్ జనరేట్ చేసిన లబ్ధిదారులకు ప్లాట్‌లను జియోట్యాగింగ్ చేయాలన్నారు. లే అవుట్లలో ఇళ్ళ నిర్మాణాలకు అవసరమైన నీటి సౌకర్యం, విద్యుచ్ఛక్తి, ఇతర మౌలిక వసతులు పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు.కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ యం. వెంకట శివరామిరెడ్డి , హౌసింగ్ పీడీ వేణుగోపాల్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

హిందూ ఫార్మసీలో జాబ్‌మేళా

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో చెన్నైకి చెందిన ఎపిసోర్స్ వారు నిర్వహించిన మెడికల్ కోడింగ్ జాబ్ మేళాకు విశేష స్పందన లభించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి. నాగభూషణం తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ప్రిన్సిపల్ నాగభూషణం అధ్యక్షత వహించగా కంపెనీ డైరెక్టర్ జె.రమేష్ మాట్లాడుతూ వారి సంస్థకు సంబంధించిన వివరాలను, ఎంపికైన విద్యార్థులకు ఇచ్చే ప్యాకేజి, ఇతర అలవెన్సులు, ప్రోత్సాహకాలు, సెలవులు లాంటి సదుపాయాలను గురించి తెలియచేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.రవికుమార్ మాట్లాడుతూ ఈ జాబ్ మేళాకు వివిధ కళాశాలల నుండి విచ్చేసిన విద్యార్థులకు, ఫార్మసీ కళాశాలల యాజమాన్యాలకు ధన్యవాదాలు తెలియచేసారు. ఈ జాబ్ మేళాకు 144 మంది హాజరు కాగా, 59 మంది విద్యార్థులు బృంద చర్చలు, ఇంటర్వ్యూలో ఉత్తీర్ణత సాధించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జూపుడి రంగరాజు, ఫార్మా.డి డైరెక్టర్ పి.సీతారామయ్య, ప్లేస్ మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ డి.బ్రహ్మశ్రీనివాసరావు, కంపెనీ మేనేజర్ రియాజ్ పాల్గొన్నారు.



ఎంపికైన విద్యార్థులతో కాలేజి యాజమాన్యం, కంపెనీ ప్రతినిధులు

పవర్‌లిఫ్టింగ్‌లో సత్తాచాటిన రేవతి

ప్రజాశక్తి-తెనాలి:



పతకాలు చూపుతున్న రేవతి

పట్టణానికి చెందిన క్రీడాకారిణి వక్కలగడ్డ రేవతి రాష్ట్రస్థాయిలో సత్తా చాటారు. ఈ సందర్భంగా షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్టు చైర్మన్ కె.లక్ష్మణ బాబు ఆధ్వర్యంలో క్రీడాకారిణిని మంగళ వారం అభినందిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 23 నుంచి 25 వరకు సుబ్బారెడ్డి స్టేడియం నెల్లూరులో జరిగిన ఏపి స్టేట్ సీనియర్ పదవ ఎక్విప్డ్ మెన్ అండ్ ఉమెన్ పవర్ లిఫ్టింగ్ అండ్ బెంచ్‌ప్రెస్ ఛాంపియన్ షిప్ పోటీల్లో రేవతి పాల్గొన్నారని, రాష్ట్రస్థాయిలో ఆమె ద్వితీయ స్థానాన్ని పొందినట్లు వెల్లడించారు. ఆమె క్రీడా ప్రతిభ తెనాలి ప్రాంతానికే గర్వకారణమని, త్వరలో జాతీయ స్థాయిలో సత్తాచాటాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

దేశం పట్ల యువత బాధ్యతగా ఉండాలి : ఎంపి

ప్రజాశక్తి-గుంటూరు

దేశం పట్ల యువత బాధ్యత కలిగివుండాలని, రాజ్యసభ సభ్యులు అయోధ్య రామిరెడ్డి అన్నారు. నెహ్రూ యువకేంద్రం గుంటూరు, హిందూ ఇంజినీరింగ్ కాలేజి సంయుక్త అద్వర్యంలో మంగళవారం యువ ఉత్సవ్-2023 స్థానిక హిందూ కాలేజిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువతకు అమ్రిత్ కాల్ యొక్క పంచ్‌ప్రాణ్ అనే థీమ్‌తో పెయింటింగ్, రైటింగ్, మొబైల్ ఫోటోగ్రఫీ, ఉపన్యాసం, సాంస్కృతిక కార్యక్రమాల పోటీలు నిర్వహించారు. రాజ్యసభ సభ్యులు అయోధ్య రామిరెడ్డి మాట్లాడుతూ యువత నైపుణ్యాలు అభివద్ధి చేసుకోవాలన్నారు. వారి ప్రతిభను ప్రదర్శించడానికి ఇలాంటి యూత్ ఉత్సవాలు చక్కటి వేదికలు అని అన్నారు. గుంటూరు ఆర్‌డిఒ ప్రభాకర్‌రెడ్డి, హిందూ కళాశాల ప్రిన్సిపాల్ పి.ఎం.ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ కె.వి.ఎస్.దుర్గాప్రసాద్, స్పందన ఇదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ ఇదా నిర్మల, నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి కిరణ్మయి దేవిరెడ్డి పాల్గొని ప్రసంగిం చారు. ఈ పోటీలలో విద్యార్థులు, వి ఆర్ విత్ యూ ట్రస్ట్ సభ్యులు, యువజన సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొన్నాయి. ఎం పోటీలలో గెలుపొందిన వారికి అతిథులు క్యాష్‌ప్రైజ్, ప్రశంసాపత్రాలు అందచేశారు.



విజేతలకు బహుమతులు అందచేస్తున్న అయోధ్యరామిరెడ్డి